Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 224 విశాఖపట్నం, 20 జూన్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్‌కల్యాణ్



విజయవాడ: ఏపీ ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధుల మంజూరు దస్త్రంపై, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణ దస్త్రంపై ఆయన సంతకాలు చేశారు. అనంతరం సోదరుడు నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, నేతలు పవన్‌కు అభినందనలు తెలిపారు.

డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్‌కల్యాణ్‌కు మంత్రులు, జనసేన నేతలు అభినందనలు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, తెదేపా నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తదితరులు ఉన్నారు.

## నలంద.. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మిళితం



పాట్నా: నలంద అంటే పేరు కాదని.. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మిళితమని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బుధవారం రాజ్‌గిర్‌లో నలంద యూనివర్సిటీ కొత్త క్యాంపస్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ అగ్నికీలలు పుస్తకాలను కాల్చవచ్చు.. కానీ జ్ఞానాన్ని మాత్రం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సత్యాన్ని నలంద పునరుద్ఘాటిస్తుందన్నారు.

ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేసిన 10 రోజుల్లోనే ఇలా నలంద యూనివర్సిటీకి వచ్చి క్యాంపస్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ యూనివర్సిటీ భారతదేశ చరిత్ర మాత్రమే కాదని.. ఆసియాలో ఒక భాగమన్నారు. ఈ యూనివర్సిటీ పునర్నిర్మాణంలో ఇతర దేశాలు సైతం పాలుపంచుకున్నాయని ప్రధాని మోదీ వివరించారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు.. ఈ నలంద యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వచ్చేవారన్నారు. దాదాపు 20 దేశాలకు చెందిన విద్యార్థులు.. ఈ నలందలో చదువుకున్నారని గుర్తు చేశారు. ఈ నలంద యూనివర్సిటీ వసుధైక కుటుంబ స్ఫూర్తిని ప్రతీక అని అన్నారు.

2016లో నలంద యూనివర్సిటీని ఐక్యరాజ్య సమితి

(మిగతా 2లో)

## ఢిల్లీ నీటి సంక్షోభం పరిష్కరించకుంటే నిరవధిక దీక్ష: ఆతిశీ



ఢిల్లీ: ఒకవైపు భానుడి ప్రతాపం.. మరోవైపు నీటి సంక్షోభం ఢిల్లీ ప్రజలను పీడిస్తున్నాయి. నీటి కొరతతో నగరవాసులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని ఢిల్లీ ప్రభుత్వం కోరింది. నగరంలో నెలకొన్న నీటి ఎద్దడికి రెండు రోజుల్లో ముగింపు పలికేలా చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది.

తమ నీటి వాటాను హరియాణా ప్రభుత్వం సరైన సమయానికి విడుదల చేయకపోవడంతో ఢిల్లీలో నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతోంది. "వాటా ప్రకారం.. హరియాణా నుంచి ఢిల్లీకి 613 MGD (రోజుకు మిలియన్ గ్యాలన్లు) రావాల్సిఉంది. కానీ, మంగళవారం 513 MGDలను మాత్రమే విడుదల చేశారు. ఒక MGD నీరు 28,500 మంది అవసరాలకు వినియోగించవచ్చు. అంటే 28 లక్షల మందికి పైగా నీటి కొరతతో నరకం చూస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికి ఎన్నోసార్లు అక్కడి ప్రభుత్వానికి లేఖ రాశాను" అని ఆప్ మంత్రి ఆతిశీ తెలిపారు.

ప్రస్తుతం హీట్‌వేవ్ కారణంగా ఇబ్బంది పడుతున్న నగరవాసులకు నీటి సంక్షోభం కూడా తోడైందని ఢిల్లీ మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. "ఈ సమస్యను పరిష్కరించాలని ప్రధాని మోదీకి లేఖ రాశా. ఒకవేళ జూన్ 21 లోగా వారు స్పందించకపోతే.. నిరవధిక దీక్ష చేపడతా" అని ఆతిశీ స్పష్టంచేశారు. కాగా..

(మిగతా 2లో)

## ఏపీ హోంమంత్రిగా స్వీకరించిన వంగలపూడి అనిత



అమరావతి: ఏపీ హోంమంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతలను స్వీకరించారు. సచివాలయంలోని బ్లాక్-2లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె బాధ్యతలను స్వీకరించారు. హోంమంత్రిగా బాధ్యతలను స్వీకరించిన వంగలపూడి అనితకు వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఇక హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో అనితను పార్టీ నేతలతో పాటు ఉన్నతాధికారులు కలసి అభినందనలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఒక మహిళ హోం మంత్రిగా బాధ్యతలను స్వీకరించడం ఇదే తొలిసారి. ఆమెతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

## రెండున్నర దశాబ్దాల తర్వాత ఉత్తర కొరియాలో అడుగుపెట్టిన పుతిన్.. కిమ్ ఆలింగనం



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఉత్తర కొరియాలో ఘన స్వాగతం లభించింది. దాదాపు 24 సంవత్సరాల తర్వాత అరుదైన సదస్సు కోసం నార్త్ కొరియాలో అడుగుపెట్టిన పుతిన్‌ను జనం కేరింతలతో అట్టహాసంగా ఆహ్వానించారు.

అమెరికా ఒత్తిడి, ఆంక్షలను ఎదుర్కోవడంలో భాగంగా భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడమే లక్ష్యంగా పుతిన్ నేడు రాజధాని ప్యాంగ్యాంగ్ చేరుకున్నారు. రాజధాని మీదుగా ప్రవహించే తైడాంగ్ నది పక్కనున్న స్క్వేర్ వద్ద పుతిన్‌కు సైనిక వందనం లభించింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పౌరులు కూడా పెద్ద సంఖ్యలో హాజరైనట్టు రష్యన్ మీడియా పేర్కొంది. బెలూన్లు చేపట్టిన చిన్నారులు, గ్రాండ్ పీపుల్స్ స్టడీ హాల్‌లో జాతీయ జెండాలతో కూడిన ఇద్దరు నేతల భారీ చిత్రపటాలు ఉండడం రష్యన్ మీడియా ప్రసారం చేసిన వీడియోలో కనిపించింది.

కిమ్, పుతిన్ ఇద్దరూ కలిసి ఆ తర్వాత చర్చల కోసం కుమసుసాన్ ప్యాలెస్‌కు వెళ్లారు. ఉక్రెయిన్‌తో యుద్ధం సహా రష్యన్ విధానానికి నార్త్ కొరియా అందిస్తున్న మద్దతుకు పుతిన్ కృతజ్ఞతలు తెలిపినట్టు మీడియా పేర్కొంది. అమెరికా, దాని మిత్రదేశాల ఆధిపత్య, సామ్రాజ్యవాద విధానాలపై మాస్కో పోరాడుతుందని పుతిన్ చెప్పినట్టు వివరించింది.

ఈ సందర్భంగా కిమ్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియా-రష్యా సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ప్యాంగ్యాంగ్ విమానాశ్రయానికి చేరుకున్న పుతిన్‌ను కిమ్ జోంగ్ ఉన్ ఆలింగనం చేసుకుని ఘన స్వాగతం పలికారు.

## ప్రజల ఆహ్లాదం కొరకే పార్కుల అభివృద్ధి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజల ఆహ్లాదం కొరకు పలు పార్కులను జివిఎంసి అభివృద్ధిపరచి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరుగుచున్నదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ పరిధిలోని ముడసర్లోవ వద్ద చిల్డ్రన్ పార్క్, ఐటీ సెజ్ సమీపం లో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కు, టెన్నిస్ కోర్టు పార్కుల పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ముడసర్లోవ పాత నర్సరీ ప్రదేశం లో నిర్మిస్తున్న చిల్డ్రన్ పార్క్ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ముడసర్లోవ చిల్డ్రన్ పార్కులో వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి, వాకింగ్ ట్రాక్ కు అడ్డంగా ఉన్న చెట్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా మరోచోటికి మార్చు చేయాలని, పార్కును పూర్తిగా పిల్లల కొరకు నిర్మించడం జరుగుచున్నదని, పిల్లల ఉల్లాసానికి, ఆనందాలకు అనుగుణంగా ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యావరణహిత వస్తువులతో పిల్లల ఆటలకు, కార్యకలాపాలకు ఆట పరికరాలను, మరుగుదొడ్లను ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్ది పార్కును అందుబాటులోనికి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును కమీషనరు ఆదేశించారు. తదుపరి ముడసర్లోవ డంపింగ్ యార్డ్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

అనంతరం ఐటీ సెజ్ సమీపం లో తారకరామా నగర్ లేఅవుట్ వద్ద ఐటి పార్కును, టెన్నిస్ కోర్టు పార్కులను పరిశీలించి పనులు వేగవంతం చేసి, ప్రజలకు పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్య నిర్వహక ఇంజనీరు శాంతిరాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ కిషోర్, ఉపకార్య నిర్వహక ఇంజనీర్ వంశీ, సహాయక ఇంజనీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలో సామగ్రి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ



**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అమరావతిలో పర్యటిస్తారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కూల్చివేసిన ప్రజావేదిక వద్ద నుంచి పర్యటన ప్రారంభమవుతుందని తెలిపారు. సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం అక్కడే చంద్రబాబు మీడియాతో మాట్లాడతారని చెప్పారు. ముందుగా కమిటీలు వేసి రాజధానిలో జరిగిన నష్టాన్ని పరిశీలిస్తామని మంత్రి వివరించారు. టెండర్ల కాలపరిమితి ముగిసినందున కొత్తగా అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. దీనికోసం మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతుందన్నారు. పనులు ఎప్పటి నుంచి ప్రారంభించాలనేది క్యాబినెట్‌లో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజధానిలో సామగ్రి దొంగిలించిన

(మిగతా 2లో)

## పైడితల్లి అమ్మ వారు అత్యంత మహిమాన్వితము



**సింహచలం, (విశాఖ సమాచారమ్):** అప్పన్న సోదరి,అడవివరం పరిసర ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్యదేవత శ్రీ పైడితల్లి అమ్మవారు అత్యంత మహిమాన్వితమని సింహాచలం దేవస్థానం ఈవో సింగాల శ్రీనివాసమూర్తి అన్నారు. సింహాచలం పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా రెండు రోజులపాటు విశేష పూజాధికార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ మరిడిమాంబ, సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో పాత గోశాల వద్ద ఏర్పాటు చేసిన పండుగ సంబరాలలో ఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు గ్రామ దేవతల ఆశీస్సులే రక్షగా నిలుస్తాయన్నారు. చందనోత్సవంతో పాటు అనేక ఉత్సవాలు అందరి సహకారంతో విజయవంతం

(మిగతా 2లో)

## కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3వ తేదీ వరకూ బుధవారంనాడు పొడిగించింది. ఆయనతో పాటు కేసులో మరో నిందితుడు వినోద్ చౌహాన్ జ్యుడిషియల్ కస్టడీని సైతం జూలై 3 వరకూ కోర్టు పొడిగించింది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ఇరువురిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అవినీతి ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది.

గోవా ఎన్నికల కోసం బీఆర్ఎస్ నేత కె.కవిత నుంచి అభిషేక్ బోయనపల్లి ద్వారా రూ.25 కోట్లు వినోద్ చౌహాన్ అందుకున్నట్టు ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నెలాఖరులోగా వినోద్ చౌహాన్‌పై ప్రాసిక్యూషన్ కంప్లయింట్ నమోదు చేయనున్నట్టు చెప్పారు. వినోద్ చౌహాన్‌ను మేలో అరెస్టు చేశారు. మనీ లాండరింగ్ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం కేజ్రీవాల్ చేసుకున్న దరఖాస్తుతోనూ ఈడీ విభేదిస్తోంది. తీవ్రమైన ఆర్థిక నేరాలతో కేజ్రీవాల్‌కు సంబంధాలున్నట్టు తగినన్ని సాక్ష్యాలున్నాయని చెబుతోంది.

(మొదటి పేజీ తరువాయిలు)

## నలంద.. భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమ్మిళితం

వారసత్వ ప్రదేశంగా గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్, బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్, సీఎం నితీశ్ కుమార్, నలంద యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అరవింద్ పనగారియాతోపాటు 17 దేశాలకు చెందిన రాయబారులు హాజరయ్యారు.

## దిల్లీ నీటి సంక్షోభం పరిష్కరించకుంటే నిరవధిక దీక్ష: ఆతిశీ

యమునా నదీ ప్రవాహం తగ్గడంతో దిల్లీ నీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను కొంతైనా తగ్గించేందుకు నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతినకుండా అధికారిక బృందాలు గస్తీ కాస్తున్నాయి.

## రాజధానిలో సామగ్రి దొంగిలించిన వారిపై చర్యలు తీసుకుంటాం: మంత్రి నారాయణ

వారిపై చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. రాజధానిలో ఇళ్ల స్థలాల అంశం సుప్రీంకోర్టులో ఉందని, న్యాయసలహా తీసుకుని ముందుకెళ్తామని మంత్రి తెలిపారు.

## పైడితల్లి అమ్మ వారు అత్యంత మహిమాన్వితము

చేసుకోగలిగామని, ఇప్పుడు అప్పన్న సోదరి పైడితల్లి అమ్మవారి పండుగను కూడా ఎంతో ఘనంగా ఆయా గ్రామాల ప్రజలందరూ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సింహాచలం ఆలయ ఈవోగా సేవలు అందించే అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నట్లు చెప్పారు. సెంచూరియన్ యూనివర్శిటీ చాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా పండుగ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. సిరులొలికించే సింహాద్రినాథుడు, అమ్మవారుల ఆశీస్సులు దేశ ప్రజలందరిపైనా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పెందుర్తి మండల పరిషత్ అధ్యకురాలు మధుపాడ నాగమణి మాట్లాడుతూ విజయనగరం పైడితల్లి అమ్మవారి పండుగ తరహాలో అప్పన్న సోదరి పండుగ నిర్వహించుకోవడం. అభినందనీయమన్నారు. అమ్మవారుల ఆశీస్సులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమ నిర్వాహకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహచలంలో జన్మించడం తన పూర్వజన్మ

సుకృతము గా భావిస్తున్నట్లు చెప్పారు . ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా పండుగను ఎంతో ఘనంగా ప్రజలు అందరు నిర్వహించుకున్నామన్నారు. పండుగను విజయవంతం చేసిన సింహచలం దేవస్థానం అధికారులకు, ఉత్సవ కమిటీకి, ఆయా పార్టీల నేతలకు,గ్రామ ప్రజలు కు గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కార్పోరేటర్లు పల్లా శ్రీనివాసరావు, సీనాపతి అప్పారావు, ముమ్మన దేముడు, కందుల నాగరాజు, గ్రేటర్ చీఫ్ ఇంజనీర్ రఘు రామ కృష్ణరాజు,ఏసీపీ చలమల శెట్టి వివేకానంద, సూపరిండింటెంట్ ఇంజనీర్లు వినయ కుమార్, కెఎల్ఎన్ రవి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాసరాజు,సి హెచ్ వెంకట రమణ రాంబాబు, కళా ఆసుపత్రి, గాయత్రి ఆసుపత్రి ఎఎన్ బీచ్ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ పివి రమణమూర్తి, డాక్టర్ కె. రామ్ కుమార్, డాక్టర్ జహీర్ అహ్మద్ తో పాటు పెద్ద ఎత్తున ప్రముఖులు పాల్గొన్నారు.

## భీమిలి లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక బ్యాంక్ కోలనీ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ ఎం పి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనం గా జరిగాయి. ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గాదం మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి అడ్డాల వెంకట వర్మ రాజు( హసిని వర్మ) కేక్ ను కత్తిరించి సంబరాలు ప్రారంభించారు ఈ సందర్భం గా పార్టీ కార్యకర్త లకు ఆయన మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమం లో పార్టీ 3,6 డివిజన్ల అధ్యక్షులు రజినీకాంత్, గౌతమ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీలా వెంకటలక్ష్మి జగన్‌ను కలిశారు



పాడేరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్, వైసీపీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పిల్లా వెంకటలక్ష్మి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పరామర్శించారు. జగన్ మోహన్ రెడ్డి పైలా వెంకట లక్ష్మితో ప్రేమగా మాట్లాడి 2029 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు.

# అక్కడికి బదిలీ అయితే రూ.8 లక్షల ప్రోత్సాహకం.. ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఆఫర్




బెంగళూరు: ప్రముఖ దేశీయ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు ఆకర్షణీయ బదిలీ ప్యాకేజీని ప్రకటించింది. కర్ణాటకలోని హుబ్బళ్లిలో నెలకొల్పిన డెవలప్‌మెంట్ సెంటర్‌లో పనిచేయడానికి ముందుకొస్తే రూ.8 లక్షల వరకు ప్రోత్సాహకం అందిస్తామని తెలిపింది. ఈమేరకు ఉద్యోగులకు ఇటీవల ఈమెయిల్ ద్వారా సమాచారాన్ని అందించింది. అభివృద్ధి చెందడానికి మెరుగైన అవకాశాలున్న హుబ్బళ్లిలో పనిచేసే ప్రతిభావంతుల కోసం వేచి చూస్తున్నామని అందులో పేర్కొంది.

ప్రాజెక్టు డెవలప్‌మెంట్ విధుల్లో ఉన్న బ్యాండ్-2, ఆ పైస్థాయి ఉద్యోగులకు బదిలీ ప్రోత్సాహకాలు అందిస్తామని ఇన్ఫోసిస్ (%×అటశీంఎం%) తెలిపింది. భారత్‌లోని ఏ డెవలప్‌మెంట్ సెంటర్ నుంచైనా ఉద్యోగులు ఇక్కడికి రావొచ్చంది. బ్యాండ్ 3, అంతకంటే దిగువస్థాయి ఉద్యోగులకు బదిలీ సమయంలో రూ.25,000 అందిస్తామని తెలిపింది. ఆ తర్వాత ప్రతీ ఆరు నెలలకు రూ.25 వేల చొప్పున రెండేళ్ల పాటు ఇస్తామని వెల్లడించింది. మొత్తం మీద వీరు రూ.1.25 లక్షల ప్రోత్సాహకాలు అందుకోనున్నారు. అలా బ్యాండ్ 4 ఉద్యోగులకు రూ.2.5 లక్షలు, బ్యాండ్ 5 రూ.5 లక్షలు, బ్యాండ్ 6 స్థాయి ఉద్యోగులకు రూ.8 లక్షల ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపింది.

హుబ్బళ్లి టైర్-2 సిటీగా పేరొందింది. ఇక్కడ పనిచేయడానికి ఎవరూ ఆసక్తి చూపకపోవటంతో కంపెనీ ఈ పాలసీని తీసుకొచ్చింది. ముఖ్యంగా ముంబయి-కర్ణాటక ప్రాంతాలకు చెందిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇటీవల కర్ణాటక అసెంబ్లీలో హుబ్బళ్లి ఇన్ఫోసిస్ క్యాంపస్‌కు సంబంధించి చర్చ జరిగింది. వేలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రారంభించిన ఈ కేంద్రంలో మొక్కలు మాత్రమే పెరుగుతున్నాయని ఓ ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు అక్కడ కార్యకలాపాలు ప్రారంభం కాలేదన్నారు. ఉద్యోగ కల్పన జరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం 58 ఎకరాలు కేటాయించిందని గుర్తుచేశారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇన్ఫోసిస్ తాజా చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

ఇన్ఫోసిస్ తాజాగా ప్రకటించిన ప్రోత్సాహక పాలసీని కర్ణాటక పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి శాఖ మంత్రి ఎంబీ పాటిల్ కొనియాడారు. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. టెక్ పరిశ్రమలో వినూత్న ఆవిష్కరణలు.

# ఊహల సుందరి జారా శతావరీ



అంతర్జాతీయంగా జరుగుతున్న ఓ అందాల పోటీల్లో భారత్‌కు చెందిన జారా శతావరీ పోటీ పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా వందల మందిని వెనక్కినెట్టి టాప్-10 ఫైనలిస్ట్‌లో ఒకరిగా నిలిచింది. ఇందులో వింతేముంది.. అందగత్తెల పోటీలు సహజమే కదా అనుకుంటున్నారా? అక్కడే ఉంది అసలు మతలబు..! ఈ జారా అమ్మాయి కాదు.. అసలు మనిషే కాదు. కృత్రిమ మేధతో సృష్టించిన ఓ 'డిజిటల్ భామ.

ఈ ఏఐ మాయతో పుట్టుకొచ్చిన అందాల భామలు కొద్ది రోజులుగా నెట్టింట్లో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. రీల్స్, వాణిజ్య సంస్థల ప్రచారం, ప్రకటనల ద్వారా విపరీతంగా ఆకట్టుకుంటున్నారు. అసలు నిజమైన అమ్మాయిలు కాదంటే నమ్మలేని పరిస్థితి ఉంది. అందుకే ఈ ఊహా సుందరుల కోసం 'ఫ్యాన్‌వ్యూ' అనే సంస్థ అందాల పోటీలకు సిద్ధమైంది. మిస్ ఇండియా, మిస్ వరల్డ్ వంటి పోటీల్లాగే వీరి ప్రతిభను పరీక్షించి గెలిచినవారికి 'మిస్ ఏఐ' టైటిల్ ఇవ్వనుంది.

ప్రపంచంలోనే ఈతరహా పోటీ జరగడం ఇదే తొలిసారి. ఈ మొట్టమొదటి 'Miss AI' పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి 1500 మంది ఏఐ మోడల్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లు పోటీపడ్డారు. వీరిలో నుంచి 'టాప్ 10' ఫైనలిస్ట్‌లను ఎంపిక చేయగా.. అందులో భారత్‌కు చెందిన జారా శతావరీ చోటు దక్కించుకుంది. ఈ భామల లుక్స్, వీరిని సృష్టించడం కోసం ఉపయోగించిన సాంకేతిక నైపుణ్యాలు, సోషల్ మీడియాలో అవి చూపుతున్న ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వీరిని ఎంపిక చేస్తున్నారు. ఈ పోటీలకు మొత్తం నలుగురు న్యాయనిర్ణేతలు ఉండగా.. వీరిలో ఇద్దరు ఏఐ ఇన్‌ఫ్లూయెన్సర్లు కావడం విశేషం. త్వరలోనే 'మిస్ ఏఐ' విజేతలను ప్రకటించనున్నారు.

భారత్‌కు చెందిన ఓ మొబైల్ యాడ్ ఏజెన్సీ సహ వ్యవస్థాపకుడు రాహుల్ చౌదరి.. జారాను సృష్టించారు. ఈమె ఓ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తోంది. హెల్త్, ఫ్యాషన్ ట్రెండ్స్‌పై అందులో బ్లాగ్స్‌ను ప్రచురిస్తోంది. 'ఏఐ ఇన్‌ఫ్లుయెన్సర్'గా మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే హార్మోన్ సమస్యలు, పీసీఓఎస్, డిప్రెషన్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తోంది. గతేడాది జూన్ నుంచి పీఎంహెచ్ బయోకేర్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తోంది. 2023 ఆగస్టులో 'డిజిమోజో' ఈ సర్వీసెస్ ఎల్ఎల్‌పీ'లో ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ టాలెంట్ మేనేజర్‌గా చేరింది. ఈమె ఇన్‌స్టా ఖాతాకు 7500 మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు.

కంటెంట్ డెవలప్‌మెంట్, డేటా అనాలసిస్, బ్రాండ్ అవేర్‌నెస్, క్రియేటివ్ ఐడియేషన్, హెల్త్-వెల్‌నెస్ కన్సల్టింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, కంటెంట్ క్రియేషన్, ఫ్యాషన్ స్టైలింగ్ ఇలా 13 విభాగాల్లో జారాకు నైపుణ్యం ఉందట. కోలముఖం, సొగకళ్ల అందంతో అచ్చం నిజమైన అమ్మాయిలా ఎంతోమంది కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతోంది. ఇప్పుడు 'మిస్ ఏఐ' పోటీల్లో ఫైనలిస్ట్ జాబితాలో చోటు దక్కించుకోవడంతో ఈమె ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి.

దీనిపై ఈ డిజిటల్ భామ సృష్టికర్త రాహుల్ ఆనందం వ్యక్తంచేశారు. "కృత్రిమ మేధ వల్ల ప్రయోజనాలతో పాటు సవాళ్లు ఉన్నాయి. ఈ సాంకేతికతను ఎలా ఉపయోగిస్తున్నామన్న దానిపై అది ఆధారపడి ఉంటుంది. అనేక విషయాల్లో అవగాహన కల్పించడమే జారా లక్ష్యం. ఎనర్జీ, అందమైన చిరునవ్వుతో ఫాలోవర్లను ఆకట్టుకుంటోంది. దీంతో ఆమె చెప్పే విషయాలను వారు అనుసరించేందుకు ఇష్టపడుతున్నారు" అని ఆయన అన్నారు.

# మద్యం మత్తులో యువకుడిని కారుతో ఢీకొట్టిన వైకాపా ఎంపీ కుమార్తె

చెన్నై:ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న యువకుడిని కారుతో ఢీకొట్టి అతని మృతికి కారణమైన ఆంధ్రప్రదేశ్ వైకాపా ఎంపీ బీద మస్తాన్‌రావు కుమార్తెను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. చెన్నై బెసంట్‌నగర్‌కు చెందిన సూర్య (22) పెయింటర్. సోమవారం మధ్యాహ్నం మద్యం మత్తులో బెసంట్‌నగర్ కళాక్షేత్రకాలనీ వరదరాజసాలైలో ఫుట్‌పాత్‌పై నిద్రపోయాడు. ఆ సమయంలో ఓ కారు ఫుట్‌పాత్‌పైకి దూసుకొచ్చి సూర్యపై ఎక్కింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతణ్ని స్థానికులు ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారులో ఇద్దరు మహిళలున్నట్లు తెలిసింది. వాహనం నడిపిన మహిళ అక్కడి నుంచి కారుతో పాటు పరారయింది. మరో మహిళ ప్రమాదం గురించి ప్రశ్నించిన ప్రజలతో వాగ్వాదానికి దిగి అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆ ఇద్దరు మహిళలూ మద్యం మత్తులో ఉన్నట్లు సూర్య బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి సీసీ కెమెరా దృశ్యాలు, కారు రిజిస్ట్రేషన్ నెంబరు, పారిపోయిన మహిళల ఫొటోలున్నా వారిని అరెస్టు చేయలేదని వారు బెసంట్‌నగర్ పోలీసుస్టేషన్‌ను ముట్టడించారు. ప్రమాద సమయంలో కారు నడిపింది ఆంధ్రప్రదేశ్‌లో వైకాపాకు చెందిన రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్‌రావు కుమార్తె బీద మాధురిగా గుర్తించారు. ఆమెను పోలీసులు అరెస్టు చేశారు.

# మళ్లీ మస్కే నంబర్1



ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మళ్లీ తొలి స్థానానికి చేరుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం.. 208 బిలియన్ డాలర్ల నికర విలువతో బెజోస్‌ను వెనక్కి నెట్టి మొదటి స్థానానికి చేరుకున్నారు. 205 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్, 199 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్డ్ తర్వాతి స్థానంలో నిలిచారు. చాలా కాలం నుంచి ఈ ముగ్గురి మధ్య గట్టి పోటీ నడుస్తోంది. తాజాగా టెస్లా షేర్లు రాణించడంతో మస్క్ తిరిగి మొదటి స్థానంలో నిలిచారు.

ఇటీవల జరిగిన టెస్లా సాధారణ వార్షిక సమావేశంలో మస్క్ వేతన ప్యాకేజీకి ఆమోదముద్ర పడింది. 56 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీని ఇచ్చేందుకు ఇన్వెస్టర్లు అంగీకరించారు. దీంతో టెస్లా షేర్లు రాణించాయి. పే ప్యాకేజీపై పోరాటం, ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికలు, టెక్-స్టాక్ ర్యాలీ కారణంగా మస్క్ సంపద బాగా పెరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వెంచర్ xAIకి 24 బిలియన్ల డాలర్లు కంటే ఎక్కువ నిధులు వచ్చి చేరడం కూడా ఆయనకు కలిసొచ్చింది. బ్లూమ్‌బర్గ్ వెల్త్ ఇండెక్స్ ప్రకారం మస్క్‌కు కంపెనీలో 65శాతం వాటా ఉంది.

పంచాంగం

గురువారం 20-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

| | |
|---|---|
| తిథి | : శు. త్రయోదశి ఉ. 06.31 త. చతుర్దశి |
| నక్షత్రం | : అనూరాధ సా. 05.38 |
| వర్జ్యం | : రా. 11.24 ల 01.03 |

## విద్యార్థులకు బ్యాగ్ లు పుస్తకాలు అందజేత



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీభీమిలి జోన్ 4 వ డివిజన్ పరిధి మంగమారిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగ్ లు పుస్తకాలు అందజేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ 4వ డివిజన్ అధ్యక్షులు పాసి నర్సింగరావు, పార్టీ కి చెందిన మాజీ సర్పంచ్ గరికిన ఎల్లయ్య(గరికిన కింగ్), వాసుపల్లి ఎల్లయ్య, పార్టీ యువజన సంఘము నాయకులు సూరడనర్సింగరావు, వాసుపల్లి మారాజు, దౌలపల్లి ఎల్లారావు, జనసేన కార్యకర్త కనకల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో పడి భర్తను చంపిన భార్య

ఆమె ఓ పరాయి మగాడి మోజులో పడింది.. ఆ బంధానికి అడ్డంగా మారాడని భర్తను చంపాలనుకొంది. ఓ సారి ప్లాన్-ఏ అమలు చేసింది.. కానీ, భర్త ప్రాణాలతో బయటపడ్డాడు. ఇక లాభం లేదని ప్లాన్-బీ అమలు చేసి హత్య చేయించింది. చివరికి అనుమానాస్పద ప్రవర్తనే ఆమె నేరాన్ని పోలీసులకు పట్టించింది.

హరియాణలో వినోద్ బరార ఓ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తుండేవాడు. అతడికి నిధి అనే మహిళతో పెళ్లైంది. ఆ దంపతులకు ఓ పాప కూడా ఉంది. వారు పానిపత్‌లో నివాసం ఉంటున్నారు. నిధి కొన్నేళ్ల క్రితం సుమిత్ అనే జిమ్ ట్రెయినర్‌తో ప్రేమలో పడింది. ఈ విషయం వినోద్ దృష్టికి రావడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో వినోద్‌ను ఎలాగైనా అడ్డుతొలగించుకొని సుమిత్‌తో జీవించాలని నిధి నిర్ణయించుకొంది. పంజాబ్‌కు చెందిన దేవ్ సునార్ అనే లారీ డ్రైవర్‌కు రూ. 10 లక్షలు చెల్లించి.. తన భర్తను వాహనంతో ఢీకొట్టి చంపాలని సూచించింది. 2021 అక్టోబర్ 5న వినోద్‌ను ఇంటి సమీపంలోనే దేవ్ లారీతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కానీ, ప్రాణాలు దక్కాయి. దీంతో నిధి భర్తను ఎలాగైన సరే అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొంది. మరోసారి దేవ్‌ను కలిసి ప్లాన్-బీ కింద కాల్చి చంపాలని సూచించింది.

రెండు నెలల తర్వాత దేవ్ రంగంలోకి దిగాడు. నిధి ఇంటికి వెళ్లి మంచానపడి ఉన్న వినోద్‌ను పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి చంపాడు. పోలీసులు దేవ్‌ను హంతకుడిగా గుర్తించి అరెస్టు చేశారు. తనపై రోడ్డు ప్రమాదం కేసు ఉపసంహరించుకొనేందుకు వినోద్ తిరస్కరించడంతోనే ఈ హత్య చేసినట్లు వాంగ్మూలం ఇచ్చాడు. ఈ ఘటన తర్వాత దేవ్ కుటుంబ అవసరాలను నిధి, జిమ్ ట్రెనర్ సుమిత్‌లే చూసుకొంటున్నారు. ఈ కేసు ఖర్చులు కూడా వారే భరిస్తున్నారు. మరోవైపు నిధి తన కుమార్తెను ఆస్ట్రేలియాలోని అంకుల్ వద్దకు పంపించేసింది. ఆమె విలాసవంతమైన జీవనశైలి వినోద్ కుటుంబీకుల్లో అనుమానాలను పెంచింది. దీంతో అతడి సోదరుడు ప్రమోద్ మూడేళ్ల తర్వాత ఎస్పీ అజీత్ సింగ్‌కు విషయం చెప్పాడు. తన సోదరుడి భార్యపై అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో పోలీసుల ప్రత్యేక బృందం నిందితుడు దేవ్ కాల్ డేటాను వెలికి తీసింది. తరచూ జిమ్ ట్రెయినర్ సుమిత్‌తో మాట్లాడుతున్నట్లు దానిలో గుర్తించారు. దీంతో పోలీసులు అతడి కాల్ డేటాను వెలికి తీయగా నిధితో సంబంధం బయటపడింది. దీంతో సుమిత్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు కుట్ర వెలుగులోకి వచ్చింది. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

## ఉక్కు పరిరక్షణే ప్రధాన ఎజెండా

**కూర్మన్నపాలెం:** ఉక్కు పరిరక్షణే ప్రధాన ఎజెండా అని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి ఆయన కూర్మన్నపాలెం కూడలిలోని ఉక్కు దీక్షా శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన గాజువాక ప్రజలు, ఉక్కు కార్మికుల రుణం తీర్చుకుంటానన్నారు. ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించేందుకు, సొంత గనులు కేటాయించేందుకు, కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కేంద్రంతో చర్చిస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న గనుల లీజును నవీకరిస్తామన్నారు. ఉక్కు పరిరక్షణపై విశాఖ ఎంపీ శ్రీభరత్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఉక్కు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి విల్లా రామ్మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, ఎం.రాజశేఖర్, కేఎస్ఎన్.రావు, ఎన్.రామచంద్రరావు, యు.రామస్వామి, వి.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో తొలిసారి దీక్షా శిబిరానికి వచ్చిన పల్లా శ్రీనివాసరావుకు నాయకులు, కార్మికులు, ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. భారీ సంఖ్యలో కార్మికులు హాజరవడంతో ఉక్కు ముఖద్వారం వద్ద సందడి నెలకొంది.

విశాఖ సమాచారమ్

గురువారం 20-06-2024

## హిందూ సాంప్రదాయంలో భోజన నియమాలు

1. భోజనానికి ముందు, తరువాత తప్పక కాళ్ళు, చేతులు కడుక్కోవాలి. తడికాళ్ళను తుడుచుకుని భోజనానికి కూర్చోవాలి.

2. తూర్పు, ఉత్తరం వైపు కూర్చుని భోజనం చేయడం మంచిది.

3. ఆహార పదార్థాలు (కూర, పప్పు, పచ్చళ్ళు, మొ.) తినే పళ్ళానికి తాకించరాదు. అలా చేస్తే అవి ఎంగిలి అవుతాయి. ఎంగిలి పదార్థాలు ఎవ్వరికీ పెట్టరాదు. అది చాలా పెద్ద దోషం.

4. అన్నపు పాత్రలో నేతి గిన్నెను పెట్టి కాచడం చేయరాదు. మెతుకులు నేతిలో పడరాదు.

5. భోజనం చేస్తున్నప్పుడు మధ్యలో లేవకూడదు.

6. ఎంగిలి చేతితో ఏ పదార్థాన్ని చూపించరాదు, తాకరాదు.

7. ఎడమచేతితో తినే కంచాన్ని ముట్టుకోకూడదు. ఒకవేళ కంచాన్ని ముట్టుకుంటే వెంటనే ఎడమచేతితో నీటిని ముట్టుకోవాలి.

8. సొట్టలు ఉన్న కంచం, విరిగిన కంచం భోజనానికి పనికిరాదు.

9. నిలబడి అన్నం తింటూ ఉంటే క్రమంగా దరిద్రులు అవుతారు. బఫే పద్ధతి పూర్తిగా మన సనాతన హైందవ ధర్మానికి విరుద్ధం. దయచేసి దీనిని వీలైనంత వరకు పాటించవద్దు. పాదరక్షలు తో పొరపాటున కూడా భోజనం చేయవద్దు.

10. భగవదార్పితం చేసి,భగవన్నామము ఉచ్చరించి భోజనం చేయాలి.

11. అన్నం తింటున్నప్పుడు వంట బాగాలేదని దూషించడం, కోపముతో అన్నం పెట్టేవారిని తిట్టడం చేయరాదు.

12. పరిషేచనము అయ్యాక ఉప్పు వడ్డించుకోరాదు. ఏవైనా పదార్థాలలో ఉప్పు తక్కువైతే ఆ పదార్థాలు ఉన్న గిన్నెలలో ఉప్పు వేసుకుని వడ్డించుకోవాలి.

13. కంచం ఒడిలో పెట్టుకుని భోజనం చేయరాదు. పడుకునే మంచం మీద భోజనం చేయరాదు. (ఇది వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో ఉన్నవారికి వర్తించదు)

14. మాడిన అన్నాన్ని నివేదించరాదు. అతిథులకు పెట్టరాదు. మన ఇంటి చాకలి వారికి పొరపాటున కూడా పెట్టకూడదు.

15. భోజనం అయ్యాక క్షురకర్మ చేసుకోరాదు (వెంట్రుకలు కత్తిరించడం).

16. గురువులు లేదా మహాత్ములు ఇంటికి వస్తేమనం తినగా మిగిలినవి పెట్టరాదు. వారికి మళ్ళీ ప్రత్యేకంగా వంటచేయాలి.

17. భోజనం వడ్డించేటప్పుడు పంక్తిబేధం చూపరాదు. అనగా ఒకరికి ఎక్కువ వడ్డించడం మరొకరికి తక్కువ వడ్డించడం చేయరాదు.

18. భోజనం చేస్తున్నప్పుడు తింటున్న పదార్థాలలో వెంట్రుకలు, పురుగులు వస్తే తక్షణం విడిచిపెట్టాలి.

19. వడ్డన పూర్తి అయ్యాక విస్తరిలో లేదా కంచంలో అవునెయ్యి వేసుకుంటే ఆహారం శుద్ధి అవుతుంది.

20. భగవన్నామము తలుచుకుంటూ లేదా భగవత్ కథలు వింటూ వంట వండడం, భోజనం చేయడం చాలా ఉత్తమం.

21. ఉపాసకులను, ఏదైనా దీక్షలో ఉన్నవారిని ఎక్కువ తినమని బలవంతపెట్టరాదు ముఖ్యముగా అయ్యప్ప దీక్షల వద్ద ఈ చెడు అలవాటు ఇటీవల కాలములో మితి మీరుచున్నది. అతిగా ఆహారం స్వీకరిచడం వారి అనుష్టానానికి ఇబ్బంది అవ్వచ్చు

22. భోజనం చేస్తున్నవారు (అనగా భోజనం తింటూ మధ్యలో) వేదం చదువరాదు.

23. పళ్ళెం మొత్తం ఊడ్చుకుని తినరాదు. ఆహార పదార్థాలను కాళ్ళతో తాకరాదు.

24. భోజనం చేస్తున్నప్పుడు నీళ్ళ పాత్రను కుడివైపు ఉంచుకోవాలి.

25. స్త్రీలు బహిష్టు కాలంలో వంట వండరాదు, వడ్డించరాదు. వారు ఆ 4 రోజులు ఎవరినీ తాకరాదు. వడ్డన సమయంలో అక్కడ ఉండరాదు.

26. అరటి ఆకుల వంటి వాటిలో భోజనం చేసిన వ్యక్తి వాటిని మడవకూడదు తిన్న విస్తరిని మడవడం అనాచారం తన ఇంటిలో ఒక్కడు ఉన్నప్పుడు ఈ నియమం వర్తించదు.

27. ఎంగిలి విస్తరాకులను తీసేవాడికి వచ్చే పుణ్యం అన్నదాత కు కూడా రాదని శాస్త్రం. జగద్గురువైన శ్రీకృష్ణుడు కూడా ధర్మరాజు చేసిన రాజసూయయాగంలో లక్షలాది మంది తిన్న ఎంగిలి ఆకులు ఎత్తాడని మహాభారతం చెబుతోంది

28. భోజనం అయ్యాక రెండు చేతులూ, కాళ్ళూ కడుక్కోవాలి. అవకాశం లేనప్పుడు రెండు చేతులైనా తప్పక కడుక్కోవాలి. నోరు నీటితో పుక్కిలించుకోవాలి.

29. భోజనం అయ్యాక నేలను లేదా బల్లను శుద్ధి (మెతుకులు తీసేసి, తిన్న చోట తడిగుడ్డతో శుభ్రం) చేసి మాత్రమే అక్కడ వేరేవారికి భోజనం వడ్డించాలి ఇప్పటికీ సదాచారాలు పాటించే కొందరి ఇళ్ళల్లో గోమయం లేదా పసుపు నీళ్ళు చల్లి మరీ శుద్ధి చేస్తారు

30. స్నానం చేసి మాత్రమే వంట వండాలని కఠోర నియమము. పెద్దలు, సదాచారపరాయణులు హోటళ్ళలో మరియు ఎక్కడంటే అక్కడ భోజనం చేయకపోవడానికి ఇదే ముఖ్యకారణం. అక్కడ వంట చేసే వారు స్నానం చేసారో లేదో తెలియదు, పాచిముఖంతో వంట చేసినా, రోడ్డు మీద తిరిగే చెప్పులు ధరించి వంటచేసినా దోషం. అవి తిన్న వారికి మెల్లగా వారి మనసుపై ప్రభావం చూపుతుంది. పుణ్యం క్షీణిస్తుంది.

31. ఒకసారి వండాక అన్నము, కూర, పప్పు వంటి ఇతర ఆహార పదార్థాలను మళ్ళీ వేడి చేసి తినరాదు. ద్విపాక దోషం వస్తుంది.

32. ఆడవారు గాజులు ధరించకుండా భోజనం చేయరాదు. వడ్డించరాదు.

మన ఆంధ్రరాష్ట్రము అన్నపూర్ణగా కీర్తించ బడటానికి మన పూర్వీకులు పాటించిన పై సూత్రాలే ప్రధాన కారణం. దయచేసి అయ్యప్ప మరియు ఇతర దీక్షా పరులు బయట ఎక్కడా తినకండి. కేవలం స్వాములు వండిన చోటే తినండి.

# కేన్సర్ స్క్రీనింగ్ శిక్షణాకార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో చేపట్టనున్న కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం కొరకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ, ఎన్ సి డి ప్రాజెక్ట్ జాయింట్ డైరెక్టర్ డా. నరసింగరావు తెలిపారు. బుధవారం జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో నెలరోజుల పాటు నిర్వహించనున్న "కేన్సర్ స్క్రీనింగ్ శిక్షణా శిబిరాన్ని" ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గల వైద్యాదికారులకు, స్టాఫ్ నర్స్ లకు, ఎఎన్ఎమ్ లకు బ్యాచ్ కి 50మంది చొప్పున మూడురోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం నెలరోజుపాటు కొనసాగుతుందని తెలిపారు. నోటి కేన్సర్, గర్భాశయ ముఖద్వార కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్ మొదలకు కేన్సర్లను స్క్రీనింగ్ చేయుట, పరీక్షించుట, రిఫర్ చేయుడం, ఫాలో అప్ చేయడం, మరియు ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించడం, వ్యసనములు, జీవనశైలి, ఆహారపు అలవాట్ల ప్రభావం, మరియు నైపుణ్య శిక్షణ ఇస్తారని తెకలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఎం. వినోద్ కుమార్, పి.ఒ. ఆర్బిఎస్కె డా. పి.ఎల్.రఘుకుమార్, డా. శ్యామల పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రిగా పవన్ బాధ్యతలు స్వీకరణ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన అధినేత, కూటమి నేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా మంత్రి గా బుధవారం బాధ్యతలను స్వీకరించిన సందర్భం గా భీమిలి మండలం టి నగరపాలెం గ్రామం లో కూటమి నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. పంచాయితీ సచివాలయ ఆవరణలో నాయకులు బాణసంచా కాల్చి అనంతరం కేక్ ను కత్తిరించి సంబరాలు చేసారు.కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన బీజేపీ లకు చెందిన కూటమి నాయకులు రాజగిరి సురేష్, ఇద్దిపల్లి నానాజీ ప్రసాద్,మాజీ సర్పంచ్ పొట్నూరు రాము, కొండబాబు, పంచాయితీ వార్డు సభ్యులు పూసర్ల రామారావు యాదవ్, పొట్నూరు చిట్టిబాబు, పల్ల పోతురాజు, కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వేడి గాలులకు పిట్టల్లా రాలిపోతున్న ప్రజలు



ఢిల్లీ: ఉత్తర భారతదేశంలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తర్ ప్రదేశ్, హరియాణా, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్, ఝార?ండ్, బిహార్ రాష్ట్రాల్లో వాతావరణం నిప్పుల కుంపటిలా మారింది.

45 నుంచి 50డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో వేడిగాలులకు ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు రాష్ట్రాల్లో రోజుకు పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం ఇప్పటికే రెడ్ అలర్ట్ ప్రకటించింది.

**గడిచిన 72గంటల్లో వడదెబ్బతో 15మంది మృతి..**

ఢిల్లీలో గరిష్ఠంగా 45డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జూన్ నెల సగటుతో పోలిస్తే ఇది 6డిగ్రీల అధికం. దీంతో ఎండ వేడిమి, వేడిగాలుల ధాటికి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో గడిచిన 72గంటల్లో వడదెబ్బతో 15మంది మృతిచెందారు. వీరిలో ఢిల్లీ ఆర్ఎంఎల్, సఫ్దర్ జంగ్, ఆస్పత్రుల్లో చికిత్సపొందుతూ ఐదుగురు మృత్యువాత పడ్డారు. నోయిడాలో 10మంది ప్రాణాలు కోల్పోయారు. ఢిల్లీ RML ఆస్పత్రిలో ఇప్పటికే వడదెబ్బతో 36మంది చికిత్స పొందుతుండగా.. వారిలో లైఫ్ సపోర్ట్‌పై 12మంది రోగులు ఉన్నారు. ఇలాగే వేడిగాలులు కొనసాగితే పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉండడంతో ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు.

# జివిఎంసి 4వ జోన్ లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు, అంబేద్కర్ కళ్యాణ మండపం, ఎస్.వి.పి (పూర్ణ మార్కెట్), రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 28-06-2024 న ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదిం చగలరని ఆయన తెలిపారు.

# ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



**పార్వతీపురం/సీతానగరం, (విశాఖ సమాచారమ్):** సీజనల్ వ్యాధులతో ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. సీతానగరం పిహెచ్సి బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ల్యాబ్ ను తనిఖీ చేసి ఈ మధ్య కాలంలో సీజనల్ జ్వరాలతో ఆసుపత్రికి ఎవరైనా వస్తున్నారా,వారికి చేపట్టిన నిర్ధారణ పరీక్షలు,ఆరోగ్య తనిఖీలు తదితర వివరాలపై ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. మలేరియా నిర్ధారణకు మైక్రోస్కోప్ పరీక్షా విధానం పక్కాగా నిర్వహించాలన్నారు.క్షేత్ర స్థాయిలో సేకరించిన రక్త పూతల స్లైడ్స్ సకాలంలో పరీక్షలు జరిపి ఫలితాలు వెల్లడించాలన్నారు.జ్వరాలు నమోదు అయితే తగు చికిత్స అందజేసి తర్వాత క్షేత్ర స్థాయి సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర మందులు, కుక్క కాటు,పాము కాటు ఇంజక్షన్లు లభ్యతను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వార్డులో చికిత్స పొందుతున్న రోగి ఆరోగ్య పరిశీలన చేసి తగు సూచనలు చేశారు.వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో అందు బాటులో ఉంటూ అప్రమత్తంగా ఉం డాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. నిహారిక, ఏఎంఓ సూర్య నారాయణ, సూపర్వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల కోసం తమ 'బ్యాక్ టు క్యాంపస్' క్యాంపెయిన్ జూన్ ఎడిషన్‌ను ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూన్ 21-27 మధ్య ఇది అందుబాటులో ఉండనుంది , ఈ కార్యక్రమం లో భాగంగా ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, గేమింగ్ కన్సోల్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇయర్‌ఫోన్‌లు, హెడ్‌ఫోన్‌లు మరియు ఇతర వాటిల్లో అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి అనేక రకాల ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తుంది

వినియోగదారులు సూపర్‌కాయిన్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ , ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, క్యాష్ ఆన్ డెలివరీ, యుపిఐ మరియు క్రెడిట్/డెబిట్ కార్డ్‌లతో సహా వివిధ సరసమైన మరియు లాయల్టీ ప్రయోజనాలను సైతం పొందగలుగుతారు.

షాపింగ్ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా మరియు లీనమయ్యేలా చేయడానికి, ఆన్-డిమాండ్ వీడియో సహాయం, జెన్ -ఏఐ పవర్డ్ చాట్ సహాయం మరియు మరిన్ని వంటి ఫీచర్లు అందించబడతాయి

కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న తరుణంలో, భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, మే 2024 ఎడిషన్‌ను విజయవంతంగా ముగించిన తర్వాత తన వార్షిక 'బ్యాక్ టు క్యాంపస్' ప్రోగ్రామ్ జూన్ 2024 ఎడిషన్‌ను ప్రకటించింది. జూన్ 21 - జూన్ 27 మధ్య నిర్వహించనున్న ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థి అవసరాలను తీర్చటానికి ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, గేమింగ్ కన్సోల్‌లు, మానిటర్లు, స్మార్ట్‌వాచ్‌లు, నిజమైన వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్ ఉపకరణాలు మరియు మరిన్నింటితో సహా పలు బ్రాండ్‌లలో విస్తృతమైన ఉత్పత్తులను అందిస్తుంది.

అనేక రకాల పరికరాలతో, ఈ ప్రోగ్రామ్ లో విదార్థులే ప్రాథమిక కొనుగోలుదారులైనందున, ఆర్థిక స్థోమత మరియు ప్రయోజన అనుభవానికి కూడా ప్రాధాన్యత ఇస్తుంది.

ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థల జాయింట్ వెంచర్ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. శక్తి సామర్థ్యాన్ని స్వీకరించడం మరియువిద్యుత్ పంపిణీ రంగంలో శక్తి పొదుపును ప్రారంభించండి. ఈ ఒప్పందం వినియోగదారులకు తగ్గిన శక్తి బిల్లులు, అత్యాధునిక సాంకేతికతలకు ప్రాప్యత మరియు మెరుగైన కస్టమర్ సేవతో సహా గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది.

'ఎనర్జీ ఎఫిషియెంట్ అప్లయన్స్ ప్రోగ్రామ్' కింద, భాగస్వామ్యం APEPDCL యొక్క నివాస మరియు సంస్థాగత వినియోగదారులకు సమగ్ర ఇంధన సామర్థ్య పరిష్కారాన్ని అందిస్తుంది. డిస్కామ్ పోర్టల్ వెబ్ పోర్టల్, టెక్స్ట్ మెసేజ్‌లు మరియు వాట్సాప్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ సొల్యూషన్స్ ప్రోగ్రామ్ గురించి వినియోగదారుల అవగాహనను పెంచుతుంది. వినియోగదారులు SMS, WhatsApp మరియు నెలవారీ బిల్లుల ద్వారా వారికి పంపిన అనుబంధ లింక్‌ను ఉపయోగించి EESL మార్ట్ పోర్టల్‌ను సందర్శించవచ్చు. EESL మార్ట్‌లో శక్తి సామర్థ్య ఉపకరణాలను అన్వేషించడానికి వారు డిస్కామ్ పోర్టల్‌ను కూడా సందర్శించవచ్చు.

# ఎమ్మెల్యే గణబాబును సత్కరించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబును ఆయన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ జిల్లా పూర్వపు అధ్యక్షుడు దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గణబాబును శాలువాతో సత్కరించి వినాయకుని చత్రపటాన్ని బహుకరించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండారు పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మాజీమంత్రి, మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి పుట్టినరోజు సందర్భంగా బుధవారం పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమం లో పరవాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా చిన అక్కునాయుడు, పైలా బుజ్జి,పైలా కృష్ణ, వర్రి చంద్రశేఖర్, పాతల గోపి,పైలా అప్పలనాయుడు (అప్పి) పాల్గొన్నారు.

# తలకి దెబ్బతగిలిందా....



చాలా మందికి చిన్నతనంలో కానీ, పెద్దగా అయ్యాక కానీ, ఆటలాడుతున్నప్పుడు, జర్నీ చేసినప్పుడు తలకి దెబ్బ తగులుతుంటుంది. దీనిని కొంతమంది అలా వదిలేస్తారు. కానీ, దీని వల్ల భవిష్యత్‌లో బ్రెయిన్‌పై ఎఫెక్ట్ పడుతుందని చెబుతున్నారు. దెబ్బలు తగలడం వల్ల నరాలు, రక్తనాళాలపై ఎఫెక్ట్ పడి.. బ్రెయిన్‌లో కొన్ని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. దీని వల్ల బ్రెయిన్ పనితీరు తాత్కాలికగా కోల్పోతుంది. కొన్నిసార్లు దెబ్బ తీవ్రతను బట్టి శాశ్వతంగా కూడా బ్రెయిన్ పని చేయదు.

**దెబ్బ తగిలినప్పుడు..** ఏదైనా దెబ్బ తగిలిన మొదట్లో అంతగా ఇబ్బంది ఉండదు. దీనికి అప్పటికప్పుడు ఏదైనా ట్రీట్‌మెంట్ తీసుకుంటాం. కానీ, రోజులు, వారం గడిచే కొద్దీ ఈ సమస్య పెరిగి తీవ్రత పెరుగుతుంది. ఇది డెమెన్షియాకి కారణంగా కూడా మారుతుంది.

**డెమెన్షియా..** డిమెన్షియా గురించి మీకు తెలుసా.. ఇది తలలో సమస్య కారణంగా వస్తుంది. ముఖ్యంగా తాజా పరిశోధనల ప్రకారం తలకి దెబ్బలు తగలడం వల్ల, 3 సార్లు ఏదైనా దెబ్బలు తగిలితే ఈ సమస్య వస్తుందని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు చెబుతున్నారు. 50 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు ఈ విషయం గురించి చెబుతున్నారు.

**పరిశోధకుల ప్రకారం..** తలకి మూడు సార్లు చిన్నపాటి ప్రమాదం, దెబ్బలు తగిలినా, ఒకేసారి తీవ్రమైన దెబ్బ తగిలిన వారికి ఈ ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఈ కారణంగ్ ఆటలు ఆడుతున్నప్పుడు, యాక్సిడెంట్స్ సమయంలో తగిలిన దెబ్బల కారణంగా డెమెన్షియా వస్తుందని చెబుతున్నారు.

**దెబ్బలు తగలడాన్ని బట్టి..** జీవితంలో మీకు ఎన్నిసార్లు బ్రెయిన్‌కి దెబ్బ తగులుతుందో.. మీ బ్రెయిన్ పనితీరు కూడా అంతే ఇబ్బందిగా ఉంటుందని పరిశోధన చేసిన డాక్టర్ వెనెస్సా రేమాంట్ చెప్పారు. చిత్తవైకల్యానికి తల గాయాలు ప్రధాన ప్రమాదకారకం అని చెబుతున్నారు ఈయన. కొన్నిసార్లు చిన్న ప్రభావం కూడా బ్రెయిన్ దెబ్బతినడానికి డెమెన్షియా రావడానికి కారణమవుతుందని ఆధారాలు చెబుతున్నాయి.

ఆక్స్‌ఫర్డ్ అధ్యయనం ప్రకారం వ్యక్తులకి ఎన్నిసార్లు తలకి దెబ్బ తగిలిందని తెలుసుకుని వారి బ్రెయిన్ ఎగ్జామ్ స్కోర్‌ని పరీక్షించారు. వీటిని బట్టే దెబ్బల ఆధారంగా డెమెన్షియా వస్తుందని చెబుతున్నారు. ఈ వివరాలు జర్నల్ ఆఫ్ న్యూరో ట్రామాలో ప్రచురించారు.

**నెమ్మదిగా ప్రభావం..** తలకి తాకిన దెబ్బలు నెమ్మదిగా ఎఫెక్ట్ చూపిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇలా తలకి దెబ్బ తాకిన వారు ఎక్కువగా ఆలోచించలేరు. పరిశోధకుల ప్రకారం.. ముఖ్యమైన ఘటనలు అనేవి బ్రెయిన్‌పై ఎఫెక్ట్ చూపిస్తాయి.

**టీబీఐ..** బ్రెయిన్‌పై ఎక్కువగా దెబ్బ తగలడాన్ని ట్రామెటిక్ బ్రెయిన్ ఇంజ్యూరీ అంటారు. దీని వల్ల సాధారణ బ్రెయిన్ పనితీరుకి ఆగిపోతుంది. స్వీడన్‌లోని Umea యూనివర్శిటీ పరిశోధకులు చేసిన మరో అధ్యయనం కూడా టీబీఐ డెమెన్షియాకి కారణంగా మారుతుందని చెబుతున్నారు. దెబ్బ తగిలిన మొదటి సంవత్సరంలో డెమెన్షియా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది

**డెమెన్షియా లక్షణాలు..** డెమెన్షియా వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గమనించాలని చెబుతున్నారు.

వాంతులు, మతిమరుపు, తీవ్రమైన తలనొప్పి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** మీకు తలకు ఏదైనా దెబ్బ తగిలినప్పుడు కచ్చితంగా డాక్టర్ దగ్గరికి వెళ్ళాలి. అదే విధంగా ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని కాపాడే జాగ్రత్తలు తీసుకోవాలి.

# పచ్చిబఠాణీలు ఇలా స్టోర్ చేస్తే.. ఏడాది పాటు పాడవ్వకుండా ఉంటాయ్..!



క్యారెట్‌ఆలూబఠాణీ, వంకాయ బఠాణీ, ఆలూబఠాణీ, పన్నీర్ బఠాణీ.. బఠాణీతో ఏ కూర వండినా లొట్టలు వేసుకుని మరీ తింటాం. వీటితో సమోసా, కట్లెట్, కచోరీలు లాంటి స్నాక్స్ చేసినా ప్లేట్ చిటికెలో ఖాళీ చేసేస్తాం. బఠాణీ టేస్ట్‌లోనే కాదు.. పోషకాలలోనూ అదుర్స్ అని చెప్పుకోవాలి. బఠాణీలలో బి6, విటమిన్ సీ, ఫోలిక్ యాసిడ్, ప్రొటీన్, ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. పచ్చిబఠాణీ వారి డైట్‌లో చేర్చుకోవడానికి చాలా ఇష్టపడుతూ ఉంటారు. ఐతే, సీతాకాలం పూర్తవుతోంది.. అంటే పచ్చి బఠాణీల సీజన్ కూడా పూర్తవుతున్నట్లే. సూపర్ మార్కెట్లో ఫ్రోజన్ బఠాణీ అన్ని సీజన్లలో దొరుకుతుంది కదా అని అనుకుంటున్నారా..? ఫ్రోజన్ బఠాణీలు నిలవుండేందుకు కెమికల్స్ వాడుతుంటారు. అవి ఎట్రాక్టివ్‌గా కనిపించడానికి కోసం ఆకుపచ్చ రంగు వేస్తారు. అవి తినడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో బఠాణీ కాయలు ఎక్కువగా కొని.. స్టోర్ చేసి సమ్మర్‌లోనూ ఎంజాయ్ చేయండి.

**పెన్సిల్ బఠాణీలు వాడండి..**

పెన్సిల్ బఠాణీలు రుచిలో తీపిగా ఉంటాయి. ఇవి ఏడాది పొడవునా తాజాగా ఉంటాయి. పెన్సిల్ బఠాణీల గింజల్లో పిండి పదార్థం తక్కువగా ఉంటుంది. ఇవి త్వరగా పాడవకుండా ఉంటాయి.

**ఆవ నూనె రాయండి..**

పచ్చి బఠాణీలను నిల్వ చేయడానికి, ముందుగా, బఠాణీలను ఒలిచి గింజలు వేరుచేయండి. వీటిలో నుంచి లేతగా ఉన్న బఠాణీలు, చిన్నఉన్నవాటిని వేరు చేయండి. వీటి వల్ల మిగిలినవి దెబ్బతినే అవకాశం ఉంది. మీరు పెద్దాగా, ముదిరినవి సెలెక్ట్ చేసుకోండి. ఇప్పుడు ఈ బఠాణీలపై 1 టీస్పూన్ ఆవాల నూనె వేసి బాగా కలపండి. వీటిని పాలిథిన్ బ్యాగ్‌లో వేసి టైట్‌గా రబ్బరు బ్యాడ్‌తో లాక్ చేయండి. ఈ బ్యాగ్‌ను ఫ్రిజ్‌లో ఉంచండి. ఇలా చేస్తే.. బఠాణీలు ఏడాది పొడవునా నిల్వ ఉంటాయి.

**ఉడకబెట్టండి..**

పచ్చి బఠాణీలను ఎక్కువ కాలం స్టోర్ చేయడానికి ఇది సింపుల్ పద్ధతి. మీరు నీరు మరగబెట్టి. దానిలో బఠాణీలు వేసి 2 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత వడకట్టండి. వీటిని వెంటనే ఐస్ వాటర్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేయండి. బఠాణీలు చల్లబడిన తర్వాత వాటిని శుభ్రమైన క్లాత్‌పై వేయండి. నీరు ఆరే వరకు ఉంచండి. ఆ తర్వాత వీటిని ఎయిర్ టైట్ బ్యాగ్‌లో వేసి జిప్ లాక్ చేయండి ఇలా చేస్తే బఠాణీలు ఏడాది పాటు నిల్వ ఉంటాయి.

**ఎండలో పెట్టండి..**

బఠాణీలను వలిచి.. ఆ గింజలను ఎండలో లేదా ఫ్యాన్ గాలిలో కాసేపు ఆరబెట్టండి. ఆ తర్వాత వీటిని శుభ్రమైన క్లాత్‌తో తుడిచి.. ఒక ఎయిర్ టైట్ కంటైనర్‌లో ఉంచండి. ఇలా చేస్తే.. బఠాణీలు 15 రోజుల నుంచి ఒక నెల వరకు పాడవకుండా ఉంటాయి.

# ఛాతీలో భారంగా ఉన్నా..? శ్వాస ఆడకపోయినా..? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే రిలీఫ్ వస్తుంది..!





కరోనా వైరస్, ఆస్తమా, న్యుమోనియా, ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు.. ఊపిరితిత్తుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయి. ఊపిరితిత్తులలో ఎలాంటి సమస్య వచ్చినా ఊపిరితీసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. కొన్ని సందర్భాల్లో కాలుష్యం, మనం తీసుకునే ఆహారం, ఇన్ఫెక్షన్లు.. శ్వాస తీసుకోవడం కష్టతరం చేస్తాయి. ఊపిరి ఆడకపోవడం, ఊపిరి పీల్చుకునేప్పుడు ఛాతీలో భారంగా అనిపించడం, ఊపిరి వేగంగా ఆడటం వంటి శ్వాసకోశ సమస్యలతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. మనం ఆరోగ్యంగా ఉంటానికి.. శ్వాస ప్రక్రియ సక్రమంగా జరగాలి. ఆయుర్వేదంలోని మూలికలతో శ్వసకోశ సమస్యలను దూరం చేయవచ్చని అన్నారు.

**తులసి..** తులసి శక్తివంతమైన ఆయుర్వేద మూలిక. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు. తులసి ఆకులో యాంటీఆక్సిడెంట్లు, జింక్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. తులసిలోని ఈ లక్షణాలు.. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. తులసిలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు.. శ్వాసకోశ వ్యవస్థకు మేలు చేస్తాయి, ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. బ్రాంకైటిస్, ఆస్తమా, ఇన్ఫ్లుఎంజా, దగ్గు, జలుబు వంటి సమస్యలు ఉన్నవారు తులసి ఆకుల రసాన్ని తేనెలో కలుపుకొని తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది. శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తుంది.

**పిప్పలి..** పిప్పలి.. జలుబు, దగ్గు చికిత్సకు సమర్థవంతంగా పనిచేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం ఇది, శ్వాసకోశ వ్యవస్థకు ఒక వరంలాంటిది. పిప్పలి ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది, కఫాన్ని తొలగిస్తుంది. పిప్పలిలో ఉండే.. పైపెరిన్ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. పిప్పలి పొడి తేనెలో కలిపి తీసుకుంటే.. ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**అతిమధురం..** గొంతు నొప్పి, దగ్గు వంచి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడంలో అతిమధురం అద్భుతంగా పనిచేస్తుంది. ఆయుర్వేదంలో, ఈ మూలకను న్యుమోనియా, బ్రోన్కైటిస్, ఆస్తమాతో సహా అనేక దీర్ఘకాలిక వ్యాధులను చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. అతిమధురం ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అతిమధురంలో గ్లైసిరైజిన్ అనే టానిన్.. ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడటానికి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. మీరు శ్వాస సమస్యలతో ఇబ్బంది పడుతుంటే.. రోజూ అతిమధురం టీ తాగితే, సమస్య పరిష్కారం అవుతుంది.

**నేలవేము..** నేలవేము ఆయుర్వేదం శక్తివంతమైన మూలిక. నేలవేములోని శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేషన్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, జలుబు, దగ్గు, ఫ్లూ, శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి.

**అడ్డసరం..** అడ్డసరం శ్వాసకోశ వ్యవస్థను బలపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. బ్రోన్కైటిస్, క్షయ వంటి ఊపరితిత్తుల సమస్యలకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. దగ్గు, గొంతు నొప్పి, శ్వాస సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అడ్డసరం ఆకుతో టీ చేసుకుని తాగితే.. ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది ఉంటే తొలగుతుంది.

# బరువు తగ్గాలంటే ఇంట్లోనే సులభంగా తయారు చేసే ఈ జ్యూస్‌లు .!!



నేటికాలంలో చాలామంది అధిక బరువుతో బాధపడుతున్నారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు అధిక బరువుకు కారణం అవుతున్నాయి. బరువు పెరగడం ఈజీ కానీ..తగ్గడం అంత తేలికైన పనికాదు. అందుకోసం చాలా కష్టపడాల్సిందే. బరువు తగ్గడానికి ప్రతిరోజూ వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. బరువు తగ్గడానికి మీరు రోజూ తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇవే కాకుండా డైట్ లో కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలు కూడా చేర్చుకున్నట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పానీయాలు త్వరగా బరువు తగ్గేందుకు సహాయపడతాయి. అంతేకాదు మీ జీవక్రియను వేగవంతం చేస్తాయి. శరీరంలోని టాక్సిన్స్ ను బయటకు పంపిస్తాయి.

మీరు బరువును తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తుంటే మీకు సహాయపడే కొన్ని పానీయాల గురించి తెలుసుకుదాం. ఈ పానీయాలు బరువును తగ్గించడంలో సహాయ పడతాయి. అంతేకాదు శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇంట్లోనే సులభంగా తయారు చేసుకునే ఆ పానీయాలేంటో ఓసారి చూద్దాం.

**మీ బరువును తగ్గించే 5 పానీయాలు:**

**1. నిమ్మరసం:** పరగడుపున నిమ్మరం తాగితే పగటిపూట అధిక ఆకలి కోరిక తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. నిమ్మకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో జీర్ణక్రియ సమస్యలకు చెక్ పెడుతుంది. గుండె ఆరోగ్యంగా కూడా బాగుంటుంది. నిమ్మకాయ నీరు ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలోకి ప్రవేశించి తర్వాత హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఆమ్లం మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందుకే బరువు తగ్గాలనుకునేవారికి నిమ్మకాయ రసం మంచి పరిష్కారమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం వాకింగ్ వెళ్లేటప్పుడు ఒకగ్లాసులో సగం నిమ్మకాయను పిండుకుని తాగండి. మీకు తియ్యగా కావాలనుకుంటే అందులో కొంచెం తేనెను కలుపుకోవచ్చు. రుచితో పాటు అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

**2. పసుపు పాలు:** బరువు తగ్గాలనుకునేవారికి పసుపు పాలు పర్ఫెక్టుగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అందుకే దీనిని వైద్యపరంగా ఉపయోగించడమే కాకుండా వంటల్లో ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద వైద్యంలో దీనిని చర్మ రుగ్మతలు, అలెర్జీలు, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులకు నివారిణిగా ఉపయోగిస్తున్నారు. పసుపు పాలు పడుకునేముందు తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అందరికీ తెలిసిందే. కానీ ఉదయం పూట తాగితే కూడా ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. పసుపుపాలు ప్రతిరోజూ తాగినట్లయితే ఇందులో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు మీ రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. ప్రతిరోజూ పసుపుపాలు తాగినట్లయితే శరీర కొవ్వు కోల్పోతుందని వైద్యనిపుణు చెబుతున్నారు.

**3. సిట్రస్ నీరు:** త్వరగా బరువు తగ్గాలనుకునేవారికి వాటర్ డిటాక్స్ చాలా అవసరం. బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే పలు రకాల వాటర్ రెసిపిలను ప్రయత్నించవచ్చు. రోజు కేవలం నీటిని మాత్రమే తాగాలంటే కాస్త బోర్ గా ఫీల్ అవుతుంటాం. అందుకే నిమ్మ, పుదీనా,దోసకాయ, నారింజ ముక్కలను కలిపి సిట్రస్ నీటిని తయారు చేసుకోవచ్చు. శరీరం నిర్విషీకరణలో ఈ సిట్రస్ నీరు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ ఉదయం తీసుకుంటే బరువు తగ్గుతారు.

**4. గ్రీన్ టీ:** గ్రీన్ టీ బరువు తగ్గించడంతోపాటు జీవక్రియను పెంచేందుకు సహాయపడుతుంది. గ్రీన్ టీలో కెఫీన్ వంటి ముఖ్యమైన బయోయాక్టివ్ పదార్థాలు, కాటెచిన్స్ అనే ఒక రకమైన పాలిఫెనాల్స్ ఉన్నాయి. ఇవి శరీర జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ బరువును తగ్గించడానికి ఒక అద్భుతమైన మార్నింగ్ డిటాక్స్ డ్రింక్. ఇది యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. అంతేకాదు ఇందులో యాంటీబాక్టీరియల్ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరాన్ని అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. బలమైన రోగనిరోధకశక్తిని పెంపొందిస్తుంది. గ్రీన్ లో తేనె, నిమ్మ, పుదీనా ఆకులను చేర్చుకుని తాగినట్లయితే మంచి ఫలితం ఉంటుంది. అంతేకాదు శరీరానికి కావాల్సిన పోషకాలను కూడా అందిస్తుంది.

**5. అజ్వైన్ నీరు:** బరువు తగ్గాలనుకునే వారు క్యారమ్ విత్తనాలను (అజ్వైన్) నీటితో ఎక్కువగా తీసుకుంటారు. అజ్వైన్ నీరు బరువు తగ్గడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఉదయం పరగడుపునే ఈ నీటిని తాగినట్లయితే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. ఒక నెలలో 4-5 కిలోగ్రాముల బరువు తగ్గవచ్చు. ఒక టీస్పూన్ క్యారమ్ గింజలను ఒక గ్లాసు వేడి నీటిలో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

బరువు తగ్గాలనుకునేవారు పైన పేర్కొన్న పానీయాలను మీ ఉదయపు దినచర్యలో చేర్చుకోండి. ఇవి బరువు తగ్గించడంతో పాటు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మానసికస్థితిని కూడా మెరుగుపరచడంలో కీలకం పనిచేస్తాయి.

# ఈ పండ్లను పొరపాటున కూడా కలిపి తినకూడదు



రోజూ పండ్లు తినే అలవాటుంటే ఫిట్ అండ్ స్లిమ్‌గా ఉంటారు. ఆరోగ్యం కూడా ఉంటుంది. చాలా రకాల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. డైటింగ్ నిమిత్తం కూడా చాలామంది ఫ్రూట్ సలాడ్ తీసుకుంటుంటారు. అయితే ఫ్రూట్ సలాడ్‌లో కలిపే పండ్లు ఎలాంటివనేది పరిశీలించాల్సి ఉంటుంది. ఎందుకంటే కొన్ని రకాల పండ్లు కలిపి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

**ఏయే పండ్లను కలిపి తినకూడదు**

**ఆరెంజ్-క్యారట్**

ఆరెంజ్, క్యారట్ కాంబినేషన్ ఆరోగ్యానికి మంచిది కాదు. ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది. ఈ రెండింటినీ ఒకేసారి తీసుకోవడం వల్ల గుండె మంట సమస్య ఏర్పడుతుంది. కిడ్నీలు పాడయ్యే అవకాశం కూడా లేకపోలేదు.

**జామ-అరటి**

జాంకాయ, అరటి కలిపి తీసుకోవడం మంచిది కాదు. ఈ కాంబినేషన్ ఆరోగ్యానికి సమస్యగా మారుతుంది. ఈ రెండు పండ్లను కలిపి ఒకేసారి తినడం వల్ల ఎసిడిటీ, తలనొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయి.

**పైనాపిల్-పాలు**

పైనాపిల్‌లో బ్రోమెలెన్ పోషక పదార్ధముంటుంది. ఇది ఓ రకమైన ఎంజైమ్. పైనాపిల్ రసం నుంచి వస్తుంది. దీనిని పాలతో కలపడం వల్ల గ్యాస్, వాంటింగ్ సెన్సేషన్ వంటి సమస్యలు రావచ్చు.

**బొప్పాయి-నిమ్మ**

చాలామందికి పండ్లపై నిమ్మరసం పిండుకునే అలవాటుంటుంది. కానీ బొప్పాయిపై పొరపాటున కూడా అలా చేయవద్దు. అంటే బొప్పాయిపై నిమ్మరసం పిండటం మంచిది కాదు. ఎందుకంటే బొప్పాయి, నిమ్మకాయ అనేది ప్రమాదకర కాంబినేషన్. ఎనీమియా, హిమోగ్లోబిన్ సమస్య ఉత్పన్నం కావచ్చు.

**వెజిటబుల్స్-కూరగాయలు**

పండ్లతో కూరగాయల్ని కలిపి తీసుకోవడం కూడా మంచిది కాదు. కడుపులో విష పదార్ధంగా మారుతుంది. ఫలితంగా అజీర్తి, తలనొప్పి, విరేచనాలు వంటి సమస్యలు రావచ్చు.

# లెక్సికోగ్రాఫర్ సనపల జీవన్ కుమార్ చే ఇంగ్లీషులో ప్రత్యేక శిక్షణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాబ్ ఇంటర్వ్యూలలో విజయం సాధించుటకై ప్రముఖ నిఘంటుకర్త సనపల జీవన్ కుమార్ చే ( లెక్సికోగ్రాఫర్ ). రంగసాయి మీడియా అధ్వర్యంలో విశాఖపట్నం ద్వారకానగర్ లో గల పబ్లిక్ లైబ్రరీ నందు ఈనెల 30 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకూ స్పష్టమైన ఇంగ్లీష్ పై ( అక్యురేట్ ఇంగ్లీష్ ) శిక్షణా పరమైన అవగాహన తరగతి నిర్వహిస్తున్నామని ఆశక్తి గలవారు 8247829025 సెల్ నెంబర్ కి సంప్రదించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోగలరని ఈ వర్క్ షాప్ నందు అభ్యర్థులకు అరుదైన ఇంగ్లీష్ గ్రామర్, వకెబులరీ విదేశీ పుస్తకాలను పిడిఎఫ్ రూపంలో అభ్యర్థుల మొబైల్స్ కి అందజేయ బడునని అలాగే మరొక అవకాశం.. ప్రసిద్ధి చెందిన వి.యస్.డి. ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ స్పెషల్ డిస్కౌంట్ పై అభ్యర్థులకు అదే రోజు అందజేయడం జరుగుతుందని రంగసాయి మీడియా ప్రతినిధి బాదంగీర్ సాయి మీడియా కి తెలియజేశారు. ఈ అవకాశాన్ని విశాఖ జిల్లా మరియు నగరంలో ఉన్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని వారి యొక్క ఇంగ్లీష్ మాట్లాడే విధానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సాయి పిలుపు నిచ్చారు.

# వజ్జిపర్తి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వజ్జీ పర్తి శ్రీనివాసరావు కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లోఏపీసీసీ. జనరల్ సెక్రటరీ. గుత్తులు శ్రీనివాస్, సేవాదళ్ నాయకులు బమ్మిడి గంగాధర్, సొడదసి సుధాకర్ కస్తూరి వెంకటరావు, కొడిబాని పరదేశ్ సేశం శ్రీనివాస్, యూత్ సతీష్, చెన్న అప్పారావు, కదిరి జగన్, సూర్య నారాయణ, సీతారామరాజు, వరహా లమ్మ, 28వ వార్డు అధ్యక్షుడు గుర్రంకనకరావు . సత్యనారాయణ. కే. అప్పారావు. టీ. ఈశ్వరావు. త్రినాధరావు మాస్టర్. కె. శివప్రసాద్. ఈ.సాయి. వర్లయ్య, మొదలైన వారు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

# బాధ్యతలు స్వీకరించిన పయ్యావుల



**వెలగపూడి, (విశాఖ సమాచారమ్):** "రానున్న శాసన సభ సమావేశాలలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చలు జరగాలని కోరుకుంటున్నాము" అని పయ్యావుల కేశవ్ అన్నారు.

టీడీఎల్పీ లో దివంగత ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం శాసన సభ కార్యాలయంలో శాసన సభ వ్యవహారాల బాధ్యతలు నేడు స్వీకరించిన సందర్భంగా శ్రీ కేశవ్ మాట్లాడారు.

శాసన సభ ఏర్పాట్లకు చెందిన ఫైల్స్ పై తొలి సంతకాలు చేశారు.

రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ తనం తో కూడిన పారదర్శకమైన పాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని కేశవ్ తెలిపారు.

శాసన సభ కార్యదర్శి పిపికే రామాచార్యులు, సంయుక్త కార్యదర్శి విజయరాజు, ఉప కార్యదర్శి కె. రాజకుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, పీఏవో కె. పద్మజ, స్టేట్ ఆడిట్ అధికారులు, తదితరులు పయ్యావుల కేశవ్ కు అభినందనలు తెలియ జేశారు.

## రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ జెస్సీ రాజ్ కు అభినందనలు

న్యూజిలాండ్ లో ఇటీవల జరిగిన ప్రపంచ ఓషియానిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన విజయవాడకు చెందిన మాత్రపు జెస్సీరాజ్ అత్యున్నత ప్రదర్శన ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం హర్షణీయం. ఇన్ స్కేటింగ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించిన జెస్సీరాజ్ కు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మన విజయవాడకు చెందిన బాలిక ప్రపంచస్థాయిలో భారత్ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేయడం గర్వంగా ఉంది. జెస్సీ రాజ్ లాంటి ప్రతిభగల క్రీడాకారిణిలకు మా ప్రభుత్వం అన్నివిధాలా సహాయ,సహకారాలను అందించి ప్రోత్సహిస్తుంది.

# విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు యువనేత లోకేష్ శ్రీకారం

**అమరావతి, (విశాఖ సమాచారమ్):** చేయాలనుకున్న పని పూర్తయ్యేవరకు పట్టువదలని విక్రమార్కుడిలా వెంటాడే తత్వాన్ని తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబునాయుడు నుంచి వారసత్వంగా పుణికిపుచ్చుకున్న యువనేత లోకేష్... రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతల స్వీకారానికి ముందే యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఎన్నికల్లో అప్రతిహత విజయం తర్వాత కాస్తంత రిలాక్స్ అవుదామన్న ఆలోచించకుండా తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రాష్ట్రప్రజల కోసం తొలిరోజు నుంచి పని మొదలు పెట్టారు. ప్రజాదర్బార్ తో ఓవైపు నిత్యం వందలాది ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలిసి వారి కష్టాల్లో పాలుపంచుకుంటూనే హెచ్ఆర్ డి మంత్రిగా విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం అధికారులతో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. త్వరలోనే ఉపాధ్యాయ , విద్యార్థి సంఘాలు, తల్లి దండ్రులతో భేటీ అయి...వారి ఆశలు, ఆకాంక్షల మేరకు దీర్ఘకాలంగా విద్యావ్యవస్థలో వేళ్లూనుకున్న సమస్యలకు పరిష్కారం చూపాలని సంకల్పించారు. ఇందుకోసం వినూత్నమైన ఐడియాలజీతో ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికను సైతం సిద్ధం చేశారు. పేదబిడ్డలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం, విలువలతో కూడి విద్యనందించడం తప్ప సంబంధం లేని పనులను ఉపాధ్యాయులకు అప్పగించరాదన్నది ఆయన అంతరంగం. పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలికవసతుల కల్పన, ఏళ్లతరబడి హయ్యర్ ఎడ్యుకేషన్ లో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, కోర్టుల్లో ఉన్న చిక్కుముడులను తొలగించి ఫ్యాకల్టీ రిక్రూట్ మెంట్ చేయడం, చిన్నారులకు దేశంలోనే నాణ్యమైన స్కూల్ కిట్స్ అందించి, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలనేది యువనేత లోకేష్ ప్రధాన లక్ష్యాలు. వీటితోపాటు అయిదేళ్ల జగన్ పాలనలో ఉనికి కోల్పోయిన ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలకు మళ్లీ గతవైభవం తెచ్చి, ఉద్యోగాల పంట పండించాలని 100 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారు. అయిదేళ్లపాటు నిద్రావస్థలో ఉన్న యంత్రాంగాన్ని యాక్టివేట్ చేసి తనదైన ముద్ర వేసేందుకు మంత్రి లోకేష్ సిద్ధమయ్యారు.

లోకేష్ పట్టుబట్టాడంటే ఉడుంపట్టే ఎంత కష్టతరమైనా అనుకున్నది సాధించేవరకు వరకు నిద్రపోని మనస్తత్వం యువనేత నారా లోకేష్ సొంతం. ఈ అరుదైన లక్షణంతోనే కోట్లాదిమంది యువతలో ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ సంపాదించుకున్నారు. 2017-19 నడుమ కేవలం రెండేళ్లు మాత్రమే రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా లోకేష్ పనిచేసినప్పటికీ... ఆయాశాఖల్లో గతంలో ఎవరూ సాధించనంత అభివృద్ధిచేశారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా రెండున్నరేళ్లలో 25వేల కి.మీ.ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి రికార్డు సృష్టించారు. గ్రామీణాభివృద్ధి మంత్రిగా యువనేత లోకేష్ తెచ్చిన విప్లవాత్మక సంస్కరణలకు గాను 2018లో ఆయనకు స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. పరిపాలనలో ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినందుకు గాను డిజిటల్ లీడర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు సాధించారు. గ్రామీణ పాలనలో సాంకేతికతను విజయవంతంగా ఏకీకృతం చేయడంలో లోకేష్ చేసిన కృషిని గుర్తించి పంచాయత్ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం ఇన్నోవేషన్ అవార్డును అందజేసింది. కలాం ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్ అవార్డు కూడా లభించింది. 2018 సెప్టెంబర్ లో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ వార్షిక సమావేశానికి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడానికి లోకేష్ ఆహ్వానం లభించింది. ఆ తర్వాత WEF నెట్‌వర్క్ ఆఫ్ గ్లోబల్ ఫ్యూచర్ కౌన్సిల్స్ (NGFC)కి నామినేట్ చేయబడిన ఏకైక భారతీయ రాజకీయ నాయకుడు యువనేత నారా లోకేష్. నవీనమైన, వేగవంతమైన ఆలోచనలతో రెండేళ్లలోనే హెచ్ సిఎల్, కాడ్యుయెంట్, పై కేర్, జోహో, టిసిఎల్, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్ వంటి ఎన్నో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించి ఆ రంగాల్లో వేలాదిమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. తాజాగా రాష్ట్ర మానవవనరులు, ఐటి,ఎలక్ట్రానిక్స్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ సారథ్యంలో ఆయారంగాల్లో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకునే అవకాశముంది.

# ఉత్తరాంధ్రలో భూకుంభకోణాలను వెలికితీస్తాం -: మంత్రి అనగాని

జగన్ ఏలుబడిలో విచ్చలవిడిగా జరిగిన భూ కుంభకోణాలపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపీ పాలనలో గాడితప్పిన రెవెన్యూ శాఖను సరిదిద్దుతామని, వంద రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేస్తామని తెలిపారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా జరిగిన భూ కుంభ కోణాలపై విచారణ జరిపి, బాధ్యులపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. విశాఖ, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎసైన్డ్ భూములను పేదల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశారని తెలిపారు. ఈ దందాలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని, ఈ కుట్రలో అధికారులు ఉన్నా, రాజకీయ నేతలు ఉన్నా వదలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపీ పాలనలో గాడి తప్పిన రెవెన్యూ శాఖను వంద రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చేస్తామని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని భూ పరిపాలన శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్రంలో రెవెన్యూ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, భూముల రీ-సర్వే నిర్వహణ, పేదలకు ఎసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు, లబ్ధిదారులను మోసగించి జరిగిన కొనుగోళ్లు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, భూములతో ప్రతి కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని, అటువంటి శాఖను తనకు కేటాయించినందుకు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌కు సత్యప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. 2019-24 మధ్య రెవెన్యూ శాఖ ద్వారా రాష్ట్రంలో జరిగిన చర్యలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయని గుర్తుచేశారు. భూ కుంభకోణాలు ఉత్తరాంధ్రకు మాత్రమే పరిమితం కాలేదని, ఇతర చోట్ల కూడా జరిగాయని ఆరోపించారు. వీటిపై సమగ్రంగా అధ్యయనం చేయించి, తగిన ఆధారాలతో బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలను ఆందోళనకు గురిచేసిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై ఇప్పటికే సీఎం చంద్రబాబు సంతకం చేశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన బిల్లు శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టబోతున్నామని అన్నారు.

రాష్ట్రంలో భూముల రీ-సర్వే నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉందని, హడావుడి చర్యలతో ఇప్పటివరకు జరిగిన రీ-సర్వే చర్యలవల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పటివరకు 6,300 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారని సత్యప్రసాద్ అన్నారు. భూముల విస్తీర్ణం తగ్గుదల, ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని గుర్తు చేశారు. అవసరమైనచోట్ల రీ-సర్వేను మళ్లీ, మళ్లీ నిర్వహిస్తాం భరోసా ఇచ్చారు. ఒకరి పేరుబదులు మరొకరి పేర్లు భూ రికార్డుల్లో ఎక్కించారని, కులధ్రువీకరణ పత్రాల జారీ, ఇతర సేవలను ప్రజలకు సులువుగా అందించేందుకు అవసరమైన చర్యలు చేబడతామని వివరించారు.

మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్, సర్వే శాఖ కమిషనర్ సిదార్థజైన్, అదనపు కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ అధికారిణి రచన వివరించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారులతో విడిగా సమావేశమైన మంత్రి రెవెన్యూ శాఖ కార్యకలాపాలు ప్రజలకు స్నేహ పూర్వకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# గాజువాక లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** బుధవారం గాజువాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సంధర్భంగా ముత్యాలు మాట్లడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రద్వారా ప్రజలు కు ఎంతో దగ్గరై వారి మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించారని, అలాగే 2024 లో జరిగిన ఎన్నికలలో ఇండియా కూటమిని విజయానికి దగ్గరగా తీసుకొచ్చారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసరపు పైడిరాజు, 64 వార్డు, 65 వార్డు అధ్యక్షులు యరబాల భూలోక, ఎం.ఎస్. వర్మ, కట్టాఅప్పారావు, బాబుజి రావు, ఆనంద్, రాజు, ప్రసాద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## సెక్రటేరియట్‌లో మంత్రులకు ఛాంబర్లు

మొదటి బ్లాక్లో సీఎంవో కార్యాలయం ఉండగా..
బ్లాక్ - 2, గ్రౌండ్ ఫ్లోర్
రూం నెంబర్ 135 - పొంగూరు నారాయణ
రూం నెంబర్ 136 - వంగలపూడి అనిత
రూం నెంబర్ 137 - ఆనం రామనారాయణ రెడ్డి
బ్లాక్ - 2, ఫస్ట్ ఫ్లోర్
రూం నెంబర్ 208 - కందుల దుర్గేశ్
రూం నెంబర్ 211 - పవన్ కల్యాణ్
రూం నెంబర్ 212 - పయ్యావుల కేశవ్
రూం నెంబర్ 215 - నాదెండ్ల మనోహర్
బ్లాక్ - 3, ఫస్ట్ ఫ్లోర్
రూం నెంబర్ 203 - గొట్టిపాటి రవి కుమార్
రూం నెంబర్ 207 - కొల్లు రవీంద్ర
రూం నెంబర్ 210 - డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి
రూం నెంబర్ 211 - గుమ్మడి సంధ్యారాణి
రూం నెంబర్ 212 - నాస్యం మహ్మద్ ఫరూక్
బ్లాక్ - 4, గ్రౌండ్ ఫ్లోర్
రూం నెంబర్ 127 - అనగాని సత్య ప్రసాద్
రూం నెంబర్ 130 - కింజరాపు అచ్చెన్నాయుడు
రూం నెంబర్ 131 - ఎస్. సవిత
రూం నెంబర్ 132 - టీజీ భరత్
బ్లాక్ - 4, ఫస్ట్ ఫ్లోర్
రూం నెంబర్ 208 - నారా లోకేశ్
రూం నెంబర్ 210 - మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి
రూం నెంబర్ 211 - కొలుసు పార్థసారథి
రూం నెంబర్ 212 - నిమ్మల రామానాయుడు
బ్లాక్ - 5, గ్రౌండ్ ఫ్లోర్
రూం నెంబర్ 188 - బీసీ జనార్థన్ రెడ్డి
రూం నెంబర్ 191 - కొండపల్లి శ్రీనివాస్
బ్లాక్ - 5, ఫస్ట్ ఫ్లోర్
రూం నెంబర్ 210 - వాసంశెట్టి సుభాష్
రూం నెంబర్ 211 - సత్య కుమార్ యాదవ్

## ఏపీలో ఎలక్షన్ టైమ్ లో వాలంటీర్ల రాజీనామా.. మంత్రి కీలక సూచన



వైసీపీ నేతలు తమతో బలవంతంగా రాజీనామా చేయించారని మొరపెట్టుకున్న వాలంటీర్లకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక సూచనలు చేశారు.
'మీతో ఎవరైతే బలవంతంగా రాజీనామా చేయించారో వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.
అది నేనైనా సరే. నా మీద కంప్లైంట్ చేయండి.
కంప్లైంట్ చేసిన తర్వాత నన్ను కలవండి.
ఆలోచిద్దాం.' అని అచ్చెన్నాయుడు అన్నారు.
దాంతో పలు నియోజకవర్గాల్లో వైసీపీ నేతలపై వాలంటీర్లు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు.

## జిల్లా ఆసుపత్రి ని ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే విజయచందర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పట్టణ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని అకస్మాత్తుగా పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే విజయచంద్ర పర్యటించారు. ఆసుపత్రి ఉద్యోగుల పనితీరుపై ఎమ్మెల్యే విజయచంద్ర మండి పడ్డారు. ముఖ్యంగా పారిశుధ్యం పనితీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు.విధులకు వచ్చే వైద్యులు కనీసం హాజరు పట్టికలో సంతకాలు కూడా చేయకపోవడం గమనార్హం. రోగులకు ఇచ్చే ఆహారం నాణ్యత కరువైంది. ఇక్కడికి వచ్చే రోగులు వారి ఆరోగ్యం మెరుగు పడాలి అని వస్తారు, కానీ ఇక్కడ ఆహారం తిన్న వారు తిరిగి రోగాల బారిన పడే పరిస్థితి ఉంది ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గాజువాక నియోజకవర్గం శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ గాజువాక పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిగా అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో నాంది ఫౌండేషన్ వారి ప్రాజెక్ట్ నన్హి కాళీ ప్రోగ్రాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) అటానమస్ కళాశాలలో ప్రఖ్యాతి గాంచిన నాంది ఫౌండేషన్ వారి ప్రాజెక్ట్ నన్హి కాళీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆడపిల్లలు ఫుట్ బాల్ క్రీడకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా వారికి ప్రోత్సాహం అందిస్తారు . ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినులకు స్ఫూర్తిని నింపే ఇటువంటి కార్యక్రమం తమ కళాశాల లో నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేసారు. డైట్ కళాశాల యాజమాన్యం వారి సహాయ సహకారాలను అభినందిస్తూ నాంది ఫౌండేషన్ సి.ఈ.ఓ శ్రీ మనోజ్ కుమార్ కళాశాల ఫుట్ బాల్ గ్రౌండ్ జాతీయ ప్రమాణాలకు అనుగుణం గా ఉంది అని తెలియజేసారు. ప్రోగ్రాం నేషనల్ హెడ్ లిసా (కెనడా వాస్తవ్యులు) మాట్లాడుతూ డైట్ కళాశాల ప్రోత్సాహం తో రానున్న రోజులలో అనకాపల్లి జిల్లా నుండి జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడకు ఎక్కువ మంది ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ డైట్ కళాశాలలో ఎల్లపుడు సమాజ సేవకు ప్రత్యేక స్థానం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల, వైస్ ప్రిన్సిపాల్ డా. కే. దుర్గ శ్యాం ప్రసాద్, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఈశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు హేమంత్ కుమార్, నాంది ఫౌండేషన్ నుండి నాంది ఫౌండేషన్ నేషనల్ హెడ్ లిసా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాను దివ్య ప్రతిమ నేషనల్ ఫుట్ బాల్ క్రీడాకారిణి దేవు , సునీత , అనకాపల్లి జిల్లా ఫుట్ బాల్ క్రీడాకారులు, ఉత్తరప్రదేశ్ ఫుట్ బాల్ క్రీడాకారులు, గుజరాత్ ఫుట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై విత్తనాల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలు మేరకు కసింకోట మండలం మేజర్ పంచాయతీ కసింకోట ఎం పి డి ఓ కార్యాలయం అగ్రికల్చర్ ఆఫీసులో మండలంలోని రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా నారుమడులకు అవసరమయ్యే వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఆర్ జి యల్, సాంబ మైసూర్ విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదేశాలతో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి ,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు రైతులకు అంద జేసారు. విత్తనాలు కశింకోట అగ్రికల్చర్ ఆఫీసు లో అందుబాటులో వుంచి మండల రైతులకు ప్రభుత్వం సబ్సిడీ పై అందజేస్తుంది. మండలం లోని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని లాభదాయకంగా పంటలు పండించుకోవాలని ఉగ్గిన సూచించారు.

## విశాఖ బిజెపి కార్యాలయంలో అనకాపల్లి ఎం పి సి.ఎం రమేష్ కు ఘన సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంవిపి కాలనీలో ఉన్నటువంటి బిజెపి కేంద్ర కార్యాలయంలో విశాఖ జిల్లా విస్తృతస్థాయి సమావేశం లో ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ పాల్గొన్నారు. నాయకులు కార్యకర్తలు భారీ బాణా సంచా, గజమాలతో ఘనమైన స్వాగతం పలికారు. రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున అత్యధిక మెజారిటీ సాధించినందుకు గాను నాయకులు పుష్ప గుచ్ఛ మిచ్చి దుశ్శలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలి అంటే కూటమి ఉండాలి అని ప్రజలు ఆలోచించారు అని రాష్ట్రము లో ఈ మెజారిటీ లు చూస్తే ఒక రాజకీయంగా ఒక ఘనమైన చరిత్ర ఎప్పటికి ఉంటుంది అని తెలిపారు.ఉత్తరాంధ్రలో విపరీతమైన భూదందాలు చేశారు. నేను అనకాపల్లిలో గెలిచిన, విశాఖలో కార్యకర్తలకు కూడా ఏ కష్టం వచ్చిన ముందుగా ఉంటాను. ప్రతి వారం అనకాపల్లి విశాఖ ఉత్తరాంధ్ర లో ప్రతి ఒక్క కార్యకర్తకు అందుబాటు లో ఉంటాను.త్వరలో విశాఖ లో బిజెపి కి మంచి కార్యాలయం నిర్మిద్దాం.విశాఖ లో జరిగిన అన్యాయాలును రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేస్తాను అన్నారు.ఋషి కొండ పై జరిగిన దారుణం చూశాం. పేదవాడికి 48 గజాలు, జగన్ కి మాత్రం విలాసవంతమైన విశాల భవనాలు కట్టుకున్నారు.ఢిల్లీ లో ఉన్న ఆంధ్ర భవన్ కూడా చూసుకోలేని పరిస్థితి లో గత ప్రభుత్వం ఉంది అని విమర్శించారు.ముందు ఋషి కొండను పర్యాటక హెూటల్ అన్నారు. తరవాత పర్యాటక శాఖ భవనం అన్నారు చివరికి మైన భవనం కట్టారు. దీని బాధ్యులైన అధికారులను శిక్షించాలి అన్నారు. కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీఎన్ మాధవ్ విశాఖ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ మరియు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐ.ఆర్. గంగాధర్ అన్నారు. బుధవారం అనకాపల్లిలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా జన్మదిన కేకును గంగాధర్ కట్ చేసి సభ్యులకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని గంగాధర్ తన ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని తన భుజాలపై వేసుకొని గల్లీ నుండి ఢిల్లీ వరకు బలోపేతం చేసి కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించారని గంగాధరన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర దేశ ప్రజలను, ప్రజాస్వామికవాదులను, ,దళిత, గిరిజన ,బీసీ, మైనార్టీలకు ఆశాదీపంగా కనిపించిందని అన్నారు. కేంద్రంలో మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ఎంత కుటిల ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేకపోయారన్నారు . కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఈ దేశానికి దిశా ,నిర్దేశం చేయగలదని గంగాధర్ అన్నారు. దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం రాహుల్ చేస్తున్న పోరాటంలో సైనికులు వలె పని చేస్తామని సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ప్రమాణం చేశారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లా కోటేశ్వరరావు ,అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, దాడి పరమేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొల్లి సత్యారావు, కర్రి దుర్గాప్రసాద్, అల్లుమల్ల భాస్కర్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఇందుర్తి గౌరీ, ఏడువకుల దేవుడమ్మ ,ఎరుకల హక్కుల పోరాట సంఘం కన్వీనర్ పూజారి నర్సయ్య, మొదలవారు పాల్గొన్నారు.

## నాగార్జున వర్సిటీ వద్ద అమరావతి రైతుల ఆందోళన

**గుంటూరు:** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) వద్ద ఉద్రిక్తత నెలకొంది. గతంలో 3 రాజధానులకు అనుకూలంగా సమావేశం నిర్వహించిన వీసీ రాజశేఖర్ రాజీనామా చేయాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బుధవారం వర్సిటీ వద్ద ఆందోళనకు దిగారు. గేట్లు నెట్టుకుంటూ లోపలికి వెళ్లారు. రాజధాని రైతులను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుని పక్కకు నెట్టేశారు. వీసీ కార్యాలయానికి తాళం వేశారు. దీంతో రైతులు అక్కడే బైఠాయించారు. వీసీ పోస్టు నుంచి రాజశేఖర్ తప్పుకోవాలని డిమాండ్ చేశారు. రాజధాని రైతుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు.

## పార్వతీపురం అక్రమ కట్టడాల పై కొరడా ఝులిపించిన ఎమ్మెల్యే విజయచందర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం అక్రమ కట్టడాలపై, భూ అక్రమలపై ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కొరడా ఝులిపించారు. ఈ సందర్భంగా పార్వతీపురం పట్టణంలో ప్రవహిస్తున్న వరహాలు గడ్డ పరివాహ ప్రాంతాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పరిశీలించారు. ప్రవహిస్తున్న గడ్డం నైసర్గిక స్వరూపాన్ని ఇరిగేషన్ రెవెన్యూ ,పురపాలక శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అక్రమణ పై అధికారులతో చర్చించారు. అక్రమణ జరిగితే నిబంధనలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సప్తమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో బుధవారం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం .అంగరంగ వైభవం గా జరిగింది . అమ్మవారికి ప్రముఖ బిల్డర్ సంఘ సేవకుడు కాండ్రేగుల నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు, మహిళ భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు. దుర్గా మల్లేశ్వర స్వామి విగ్రహానికి మంగళ స్నానాలు చేయించారు. శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణంలో ఖీశెట్టి సంతోష్ కోమలి,, పోలమరశెట్టి వెంకట సూర్యనారాయణ నవ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, అలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ గౌరీపరమేశ్వరుల కమిటీ సభ్యులు, శ్రీ మరిడి మాంబ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బండారుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాడుగులలో మాజీ మంత్రి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి జన్మదినం సందర్భంగా జరిగిన వేడుకలలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని బండారు కు శుభాకంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ నాయకులు పైలా ప్రసాద్ , తెలుగు యువత అద్యక్షుడు సంధిన సునీల్ పాల్గొని బండారుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పల్నాడు జిల్లాలో పామాయిల్ ట్యాంకర్ బోల్తా!



**పల్నాడు జిల్లా:** పల్నాడు జిల్లా పెదనెమలి పురం వద్ద అదుపుతప్పి పామాయిల్ ట్యాంకర్ బోల్తాఈరోజు మధ్యాహ్నం పడింది. దీంతో ట్యాంకర్‌లోని పామా యిల్ కోసం స్థానికులు ఎగబడ్డారు. పామాయిల్ పట్టుకునేందుకు బకెట్లు, బిందెలతో ఒకరినొకరు తోసుకుంటూ పోటీపడ్డారు. నెల్లూరు నుంచి హైదరాబా ద్,వస్తుండగా పామాయిల్ ట్యాంకర్ బోల్తాపడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ట్యాంకర్ బోల్తా పడిన విషయాన్ని తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ట్యాంకర్ నుంచి పామాయి ల్ తీసుకెళ్లేందుకు బిందెలు, బకెట్లతో ఎగబడ్డారు. పోలీ సులు అక్కడికి చేరుకుని క్రేన్ సహాయంతో ట్యాంకర్ ను పక్కకు తొలగించారు.

# రెండవ దశ వ్యవసాయ గణనపై శిక్షణా కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 2వ దశ వ్యవసాయ గణనను 2021-22 సంవత్సరమును ప్రామాణికంగా తీసుకొని కమతాల వారీగా, పంటల వారీగా సాగు వివరాలు నమోదు చేయాలని అర్థ గణాంక శాఖ ఉపసంచాలకులు కె.సౌజన్య తెలిపారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో రెండవ దశ వ్యవసాయ గణన జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ గణనలో మండల స్థాయిలో సహాయ గణాంకాధికారులు, గ్రామ స్థాయిలో గ్రామ రెవెన్యూ అధికారి ప్రాథమిక కార్యకర్తగా, మండల సహాయ గణాంకాధికారులు మరియు మండలరెవెన్యూ ఇనస్పెక్టర్లు పర్యవేక్షకులుగా వుంటారని తెలిపారు. ముందుగా వ్యవసాయ గణనను నిర్వహించే విధానమును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు మాట్లాడుతూ వ్యవసాయ గణనకు సంబంధించి ఇన్ పుట్ సర్వే నందు రైతుల యొక్క విద్యార్హతలు,రైతులు వినియోగించిన పని ముట్లు, విత్తనములు, ఎరువులు, పురుగు మందులు, రైతు భీమా, రైతు వ్యవసాయ రుణ వివరాలు మొదలగు అంశాలను ప్రతీ మండలంలో ఎంపిక చేయబడిన గ్రామంలో ఖచ్చితత్వంతో కూడిన వివరాలను భారత ప్రభుత్వంచే పొందుపరచబడిన మొబైల్ యాప్ ద్వారా సేకరించవలసినదిగా తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో గణాంకాధికారి ఎన్.శ్రీరామమూర్తి, ఉప గణాంకాధికారులు, జిల్లాలోని సహాయ గణాంకాధికారులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశంకు ఎంఎల్ఏ గంటాకు ఆహ్వానం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల లో నిర్వహించు భీమిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం లో పాల్గొనాలని ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు ను ఎంపిడిఓ ఆహ్వానించారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి ఎంవీపీ కోలనీ లో గల ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు నివాసం కు వెళ్లి ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం కు హాజరు కావాలని ఆహ్వానించారు. ఆమె వెంట ఉన్న వారిలో పంచాయితీ విస్తరణ అధికారి గుండు అప్పలరాజు, మండల విద్యాశాఖాధికారిణి జయప్రద, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మి చెరువు పార్క్ లో దేవత మొక్కలు నాటే కార్యక్రమం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిన్న బజారు వద్ద గల జమ్మి చెరువు పార్కులో బుధవారం దేవత మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. జెసి పి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు కదిరి జగన్నాథం, ఎం బుచ్చిబాబు తదితరులు పార్కులో ఉసిరి, జమ్మి, కదంభం, మారేడు తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కదిరి జగన్నాథం మాట్లాడుతూ ప్రశాంతత కలిగిన భీమిలి ప్రాంతం లో పర్యావరణ పరిరక్షణ తో పాటు ఆహ్లాదం, ఆధ్యాత్మిక భావాలను ప్రజల్లో పెంపొందేంచుదుకు పలు మొక్కలను నాటడమే కాకుండా వాటి పరిరక్షణతో పాటు వాటిని పెంచుతామని ఆయన అన్నారు.

# సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యం







పాడేరు, (విశాఖ సమాచారమ్): సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేసారు. సికిల్ సెల్ ఎనిమియాను 2047 నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయని అన్నారు. ప్రపంచ సికిల్ సెల్ ఎనిమియా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అవగాహనా సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ బాగున్నారా ? అంటూ అందరిని పలకరించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని బాగున్నారా అని అందరూ పలకరిస్తుంటారని చెప్పారు. ఆరోగ్యాన్ని అందరూ పదిలంగా ఉంచుకోవాలని చెప్పారు. మేనరిక వివాహాల వలన వంశపారపర్యంగా సికిల్ ఎనీమియా సంక్రమిస్తుందన్నారు. మేనరిక వివాహాలు చేసుకోవద్దని హితవు పలికారు. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది సికిల్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్నారని అన్నారు. సికిల్ సెల్ ఎనిమియా అంటువ్యాధి కాదని జన్యుపరమైన వ్యాధన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి అక్సిజన్ స్థాయిలు తగ్గిపోతాయన్నారు. ప్రధానంగా రక్తహీనత లోపిస్తుందన్నారు. మహిళలు సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామ స్థాయి, మండల స్థాయిలో అవగాహనా కర్యక్రమాలు నిర్వహించి గిరిజనులను చైతన్యవంతం చేయాలని చెప్పారు.అరకు పార్లమెంటు సభ్యురాలు డా. గుమ్మా తనూజా రాణి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమీ వ్యాధి అవగాహనతోనే నిర్మూలించవచ్చన్నారు. సికిల్సెల్ ఎనిమియా వ్యాధిలో జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. 0 - 40 ఏళ్ల లోపు వారందరికి సికిల్ సెల్ ఎనిమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ ప్రతి గడపకు సికిల్ ఎనీమియా పై అవగాహన కల్పిస్తామన్నారు. ఐటిడి ఏ పరిధిలో 6.76 లక్షల మంది జానాభా కలిగి ఉన్నారన్నారు. 3.50 శాతం మంది 40 ఏళ్ల లోపు వయస్సు వారున్నారన్నారు. ఇప్పటి వరకు 1.76 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేసామని చెప్పారు. 2300 మందికి సికిల్ సెల్ ఎనిమియా పాజిటివ్ గా నిర్ధారించి ప్రతీ నెలా మందులు, రూ.10 వేలు పింఛన్ అందించడం జరుగుతోందన్నారు. 2026 నాటికి నూరు శాతం పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేసారు. మేనరిక వివాహాలు చేసుకోవద్దని సూచించారు. 30 వేల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు.

అరకు అసెంబ్లీ నియోజక వర్గం శాసన సభ్యులు రేగం మత్స్యలింగం మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సికిల్సెల్ ఎనీమియాపై అవగాహన కలిగి అధికారులు సూచనలు పాటించాలని చెప్పారు. మేనరిక వివాహాలు అరికట్టాలని,వాటి వలన అనర్ధాలు వస్తున్నాయని అన్నారు. అధికారులు చెప్పిన సూచనలు పాటించాలని సూచించారు. సికిల్ ఎనీమియా వ్యాధి గ్రస్తులకు రక్త2/3 ఏర్పడుతుందని రక్తం అందించే దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జమాల్ బాషా, జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డా. విశ్వామిత్ర, డిసిహెచ్ ఎస్ డా. కృష్ణారావు సికిల్ సెల్ ఎనిమియా పై అవగాహన కల్పించారు. వ్యాది లక్షణాల గురించి తెలియజేసారు. అంతకు ముందు అంబేద్కర్ కూడలి నుండి తలారిసింగి ఇండోర్ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు.

అతరువాత ఇంటింటికి వెళ్లి సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల నిర్వహణ ర్యాలీకి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తలారిసింగ్ గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలో 100 మందికి ఐటిడిఏ సమావేశ మందిరంలో 30 మందికి సకిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.

ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఐ.సి.డి. ఎస్.పి.డి. సూర్యలక్ష్మి, డి. ఆర్. డి. ఎ, పి.డి, మురళి, ఎంపిడి ఓ సాయి నవీన్, తాహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, గిరిజన సంక్షేమ శాఖ డి. ఇ అనుదీప్, 2. 2. దుర్గా ప్రసాద్, సిడిపిఓ ఝాన్సీ, ఎటిడబ్ల్యూఓ ఎల్. రజని, హెచ్. ఎం. రీమలి జాన్, జెడ్పిటిసి గిడ్డి విజయ లక్ష్మి, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల పై అవగాహన పెంచాలి



విజయనగరం: విపత్తులు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాల పై ప్రజలందరికీ అవగాహన కలిగించాలని డి.ఆర్.ఓ అనిత తెలిపారు. బుధవారం జాతీయ విపత్తుల బృందం తో ఆమె ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాలలో అవగాహనా సదస్సుల కోసం ఎంపిక చేయడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారంగా అక్కడి ప్రజలంతా ఈ అవగాహనా సదస్సుల్లో పాల్గొనేలా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

జాతీయ విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించు నిమిత్తం FAMEX (Familiarization Exercise and Community Awareness Preparedness Programme) 2024-25 లో భాగంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ డ్యూటీ ఎస్. కె. బెహర వారి అధ్యక్షతన 16మంది సిబ్బందితో కూడిన బృందం విజయనగరం జిల్లాలో గల విపత్కర పరిస్థితులు సంభవించు గ్రామాలలో అవగాహన కల్పించేందుకు గాను తే. 18.06.2024 నుండి 04.07.2024 వరకు పర్యటించునున్నట్లు తెలిపారు. సదరు బృందం ప్రకృతి వైపరిత్యాల ద్వారా సంభవించు హానికరం కలిగించే అంశములపై మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. వరదలు, తుఫాన్లు, అగ్నిప్రమాదములు, భూకంపాలు, గుండె పోటు సంభవించేటప్పుడు పిడిగులు పడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల్లో అవగాహనా కలిగిస్తారని తెలిపారు. విజయనగరం జిల్లాలో గంట్యాడ, గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం, పూసపాటిరేగ, భోగాపురం ,సంతకవిటి, వంగర మరియుబొబ్బిలి మండలాల్లో గల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విపత్తుల శాఖ పి.డి తారక రామా రావు, తహసిల్దార్ రత్నం, సూపరింటెండెంట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు కూటమి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలి వెల్ఫేర్ బాధితులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వెల్ఫేర్ సంస్థలో డబ్బులు కట్టిన తమను గత ఏడేళ్లగా సంస్థ ప్రతినిధులు తిప్పుతున్నారే తప్ప, మాకు ఎటువంటి న్యాయం చేయలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. బుధవారం నగరంలోని ఆశీలమెట్ట వద్ద మేఘాలయ ఎదురుగా ఉన్న వెల్ఫేర్ కార్యాలయం ఎదుట బాధితులంతా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధితుడు బాలజీ మాట్లాడుతూ మేమంతా గుడివాడ ప్రాంతం నుంచి వచ్చామని, ప్రతి నెల రైలులో వచ్చి వెళ్లడం తప్ప మేము కట్టిన డబ్బులకు మాకు న్యాయం చేయాలని కోరతున్నా సంస్థ వారు పట్టించుకోవడం లేదని, పాలసీలు కట్టిన మాకు ఇప్పటి వరకూ 70లక్షలు వరకూ చెల్లించాలని, తీరా ఇప్పుడు మీరు కట్టిన అసలు సొమ్ము మాత్రమే చెల్లిస్తామని, వడ్డీ ఏమి ఇవ్వలేమని చెబుతున్నారన్నారు.. మేము డబ్బులు చెల్లించి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని. మేము చెల్లించిన డబ్బులకు డబుల్ అమౌంట్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ నేటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.. తక్షణమే మాకు సంస్థ ఎండీ, డైరెక్టర్లు స్పందిచి చెల్లించిన డబ్బులకు అసలు, వడ్డీ కలిపి ఇవ్వాలని, మాకు తగు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

గుడివాడ పోలీసు కంప్లైంట్ ఇచ్చిన ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదన్నారు...పోలీసులు ఎందుకు కేసులు కట్టడం లేదని నిమ్మకు నీరెక్కినట్టు పోలీసులు వ్యవహరిస్తున్నారని తెలిపారు... అదే విధముగా విశాఖలోని 3వ పట్టణ పోలీసులు కేసు కూడా నమోదు చేయడం లేదని తిరిగి మా పై బెదిరింపు లు పాల్పడుతున్నారన్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు... హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించాలని డిమాండ్ చేశారు.. న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు.కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని న్యాయం జరిగే వరకు ఎన్ని రోజులు అయిన సంస్థ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు

విజయనగరం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21వ తేదీన ఆయుష్ మంత్రిత్వశాఖ, విద్యాశాఖ, యువజన సర్వీసుల శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లాలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సెట్విజ్ సి.ఇ.ఓ. బి.రామగోపాల్, ఆయుష్ మంత్రిత్వశాఖ అధికారులు డా.జె. ధనుంజయరావు, డా.బి. వరప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశాల మేరకు నగరం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. యీ ఏడాది 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని స్వీయ మరియు సమాజంకోసం యోగ అనే అంశంపై నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. యీ సందర్భంగా సూర్య నమస్కారాలు వేయిస్తూ యోగపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు.

జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పలు ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సంస్థల సహకారంతో 310 యోగాసనాలతో కూడిన బ్యానర్లను రూపొందించి ఆయా పాఠశాలల్లో యోగా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు ప్రార్థన సమయంలో యోగాసనాలు వేయించనున్నట్టు తెలిపారు. నగర ప్రజలంతా రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో పాల్గొని యోగపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు.

# ఇదెక్కడి దొంగల ముఠా.. ఒక్కో పిల్లాడి చదువుకు రూ.8 లక్షలు!

ఇప్పుడు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలు చేసేవారు ఎక్కువై పోయారు. ఈజీ మనీకి అలవాటు పడ్డవారు అంతే తెలివిగా మోసాల్లోనూ ఆరితేరిపోతున్నారు. తక్కువ ధరకే బంగారం అంటూ పలువురిని దోచుకుంటున్న ముఠాను హైదరాబాద్ రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల విచారణలో విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి.

నెల్లూరులోకి కావలికి చెందిన కాడెద్దుల విజయ్ కుమార్ అలియాస్ మహేశ్ చౌదరి.. సెంథిల్, హరీశ్, ఓం సాయికిరీటి వంటివారితో ముఠా కట్టాడు. వీరు సినిమా షూటింగుల కోసమంటూ నకిలీ బంగారం బిస్కెట్లను, నకిలీ కరెన్సీని పంజాబ్ లో తయారు చేయిస్తున్నారు. ఆ తర్వాత వీటిని కస్టమర్లకు అంటగట్టి మోసం చేస్తున్నారు. కస్టమ్స్ అధికారులు సీజ్ చేసిన బంగారమని.. తక్కువ ధరకే ఇస్తున్నామని మాయమాటలు చెప్పి నకిలీ బంగారాన్ని అసలైన బంగారమంటూ అంటకడుతున్నారు.

కస్టమర్లు ఈ ముఠాను సంప్రదించినప్పుడు వారికి అనుమానం రాకుండా ఈ దొంగల ముఠాలోని సభ్యులే కస్టమర్లలాగా వచ్చి భారీ ఎత్తున వీరి వద్ద బంగారాన్ని కొంటారు. దీంతో కస్టమర్లు కూడా వారిని చూసి తక్కువకే బంగారం వస్తుందని.. భారీగా డబ్బు చెల్లించి బంగారాన్ని కొంటున్నారు. తర్వాత ఆ బంగారంతో వెళ్తున్నప్పుడు ఈ ముఠాకు చెందిన వ్యక్తులు దారికాచి.. తాము పోలీసు అధికారులమని.. ఈ బంగారానికి బిల్లులు లేవని బెదిరించి ఆ నకిలీ బంగారాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటున్నారు.

ఇలా మహేశ్ చౌదరి ముఠా పలువురు కస్టమర్లను మోసగించింది. ఇలా బంగారమంటూ నకిలీ బంగారాన్ని అంటగట్టి మహేశ్ చౌదరి బృందం భారీగా దోచుకుంది.

నెల్లూరు జిల్లా కావలికి చెందిన మహేశ్ చౌదరి తన పిల్లలు ముగ్గురిని చెన్నైలో ఒక కార్పొరేట్ స్కూల్లో చదివిస్తుండటం విశేషం. ఒక్కొక్కరికి రూ.8 లక్షల ఫీజు చెల్లిస్తున్నాడు. అలాగే కావలిలో ఇంద్రభవనాన్ని తలపించేలా ఇల్లు కూడా కట్టాడని పోలీసుల విచారణలో తేలింది.

మహేశ్ చౌదరి మీద నెల్లూరులో ఇప్పటికే రౌడీషీట్ కూడా ఉందని పోలీసులు గుర్తించారు. నకిలీ బంగారంతో భారీగా దోచుకున్న డబ్బును రికవరీ చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు ఇలా మోసం ఎంత సంపాదించాడు? ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశాడు? ఈ ముఠాలో ఇంకా ఎవరెవరు సభ్యులుగా ఉన్నారు? సూత్రధారులు- పాత్రధారులెవరు అని పోలీసులు నిగ్గు తేలుస్తున్నారు.

ముగ్గురు పిల్లలను చెన్నైలోని కార్పొరేట్ పాఠశాలలో ఒక్కొక్కరికి రూ.8 లక్షలు ఫీజుకట్టి మహేశ్ చదివిస్తుండటంపై పోలీసులు దృష్టి సారించారు. ఆ డబ్బు కూడా ఇలా కస్టమర్లకు నకిలీ బంగారాన్ని అంటగట్టి సంపాదించిందేనని భావిస్తున్నారు.

# పారా అథ్లెటిక్స్ పోటీలలో దివ్యాంగులు తమ సత్తా చాటాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం వేదికగా పోలీస్ బేరక్స్ గ్రౌండ్ నందు ఈ నెల 30 తేదీ నుంచి ప్రారంభం కానున్న 5 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ & జూనియర్ పారా అథ్లెటిక్స్ పోటీల గోడ పత్రికను జిల్లా దివ్యాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి బుధవారం ఆవిష్కరించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీలకు అన్ని జిల్లాల నుంచి దివ్యాంగ పారా క్రీడాకారులు పాల్గొని మీ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు. ఈ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనే పారా దివ్యాంగ క్రీడాకారులు ఈ క్రింద ఇవ్వబడిన 7013569514, 9390131777 నంబర్లకు సంప్రదించి వెంటనే మీ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కో ఆర్డినేటర్ వై.శ్రీనివాస్ గౌడ్ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.రామస్వామి, బి.గణేశ్ ఎమ్ నరసింహ రాజు, హుస్సేన్,ఆవల రమేష్ బాబు, ప్రసాద్ ఆంధ్ర యూనివర్సిటీ టిఎన్టియుసి అడ్వైజర్ మరియు బీసీ లీడర్ బిజెపి యువమోర్చా సభ్యులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని నిర్మూలించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సికిల్ సెల్ ఎనిమియా వ్యాదిని నిర్మూలించుటకు ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని శాసన సభ్యులు బోనెల విజయచంద్ర తెలిపారు. జాతీయ సికిల్ సెల్ ఎనిమియా డే సందర్భంగా బుధవారం ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన, ప్రత్యేక నిర్ధారణ కేంద్రం కార్యక్రమాలకు ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రత్యేక మిషను రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభావిత గిరిజన ప్రాంతాలలో 40 సంవత్సరాలలోపు గల వారిలో ఈ వ్యాధి గల వారిని గుర్తించేందుకు జూన్ 19 తేదీ నుండి జులై 3వ తేదీవరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారని, 40 సంవత్సరాల లోపు వయస్సుగల ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్మూలనకు సహకరించాలని కోరారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమియా అంటువ్యాధి కాదని, వంశపారపర్యంగా వస్తుందని, దీనిని ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకొనుట ద్వారా భావితరాలకు సంక్రమించకుండా కాపాడుకొనుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలనా మిషనులో బాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని 40 సంత్సరాలలోపు వయస్సు గల గిరిజన ప్రాంత ప్రజలందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని, 40 సంవత్సరాల లోపు వయస్సుగల ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించాలని తెలిపారు. డిప్యూటీ వైద్యఆరోగ్య అధికారి డా. శివకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి 100 మందికి చికిత్స అందిస్తున్నామని, గత మూడు రోజులుగా జరిపిన పరీక్షలలో 214 మందిలో ఈ లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. సికిల్ సెల్ వ్యాదికి గురయిన వారిలో దీర్ఘకాలం కామెర్లు ఉండటం, రక్తహీనతతో శరీరం పాలిపోయి ఉండటం, కాళ్లు, చేతుల వేళ్లు వాపుతో వంపు తిరిగి ఉండటం, ప్లీహం వాచిపోయి ఉండటం ప్రధాన లక్షణాలన్నారు. ఈ లక్షణాలు గలవారు వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత అని ఈ సికిల్ సెల్ ఉన్నవారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్గానూ, ఒకటి మామూలుగానూ ఉన్నట్లయితే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు అంటారని, వీళ్లకి మామూలుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికీ ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయితే వారికి పుట్టే పిల్లలకు రక్తకణంలోని రెండు జన్యువులూ వంపు తిరిగి ఉంటాయని చెప్పారు. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే ఆరోగ్య సమస్యలు మొదలవుతాయని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు తగిన చికిత్స తీసుకోకపోతే తక్కువ వయసులోనే పది, పదిహేనేళ్ల లోపు చనిపోతారని. సికిల్ సెల్ వ్యాధి చికిత్సకు సరైన మందులు లేనందున, సికిల్ సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు అని డా. శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఒ పి. మురళీధర్, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు రుక్మాంగదయ్య, ఐటీడీఏ మేనేజరు యు.వి. పద్మనాభరాజు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన భార్గవికి రాచకొండ ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తీవ్ర అనారోగ్యంతో వెంటిలేటర్ పై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి నగరానికి చెందిన రాచకొండ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాచకొండ దశరథ రామయ్య దంపతులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్య దిశ గా అడుగులు వేస్తున్న మత్యకార కుటుంబానికి చెందిన డి.భార్గవి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైంది. దీంతో పేదవారైనా వారి తల్లిదండ్రులు డి.అప్పారావు, కొండలు అప్పులు చేసి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. కొన్ని రోజులుగా వెంటిలేటర్ పై ఆమెకు చికిత్సను అందించడం జరిగింది.

ఈ విషయం తెలుసుకున్న రాచకొండ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రాచకొండ దశరథ రామయ్య కుటుంబ సభ్యులు స్వయంగా 1,11,000 రూపాయలను భార్గవి తల్లిదండ్రులకు అందజేశారు. ఈరోజు స్వయంగా రాచకొండ దశరథ రామయ్య దంపతులు వెళ్లి, బాలిక తల్లిదండ్రులకు తమ ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రస్తుతం బాలికకు వెంటిలేటర్ తొలగించి, సాధారణ చికిత్స అందిస్తున్నారని మరికొద్ది రోజుల్లో కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఆమె ఆసుపత్రికి డిశ్చార్జ్ అవుతుందని వైద్యులు చెప్పడంతో వీరు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆడిటర్ మధుసూదనరావు, స్టేట్ బ్యాంక్ పెన్షనర్స్ అధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రగడ వాసు, కాలనీ పెద్దలు ఉమ్మడి అప్పారావు, దాసు, పోలి తదితరులు పాల్గొన్నారు.

# బండారు కు శుభాకాంక్షలు తెలిపిన పైలా బ్రదర్స్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మచ్చలేని మనిషి, నిరాడంబరుడు అభివృద్ధి కొరకు నిరంతరం తపించే నాయకుడు,, మాడుగుల శాసనసభ్యులు,, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. పైలా బ్రదర్స్.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకునే అంతర్జాతీయ యోగా దినోత్సవం సాధారణంగా ప్రపంచ వ్యాప్తంగా మరియు ముఖ్యంగా భారతదేశం అంతటా మనోహరమైన రోజు. యోగా భారతదేశంలో మరియు ప్రపంచంలోని యోగా కేంద్రంగా ఉన్న రిషికేశ్‌లో ఉద్భవించింది. యోగా అంటే చిత్త, వృత్తి మరియు నిరోద. వశ్యత, ఒత్తిడి మరియు నిద్ర మొదలైన వాటి నుండి యోగా వల్ల మానవులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

విభిన్నమైన మరియు సంబంధిత థీమ్‌లతో గత 9 సంవత్సరాలలో IDY ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా జరుపుకుంది. ఇప్పుడు, IDY యొక్క ఈ సంవత్సరం థీమ్

"మహిళా సాధికారత కోసం యోగా". గౌరవప్రదమైన ప్రధాన మంత్రి, మోడీ జీ మాట్లాడుతూ, IDY ఏకత్వం మరియు సామరస్యాన్ని జరుపుకునే ఒక కాలాతీత సాధనగా గుర్తించబడింది. 1DY సంపూర్ణ శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ఏకం చేసింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యోగా ప్రాముఖ్యతను విశాఖపట్నం గ్రహించింది

ప్రాముఖ్యత యోగా మరియు స్పృహ మరియు ప్రకృతి వైద్య శాఖను ప్రారంభించింది

నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి వైస్-ఛాన్సలర్, దివంగత ప్రొఫెసర్ కె. రామ కృష్ణారావు మార్గదర్శకత్వంలో ప్రత్యేక విభాగంగా ఏర్పడిన ఈ విభాగం బీచ్‌తో పాటు 5 ఎకరాల విస్తీర్ణంలో యోగా విలేజ్‌గా ప్రసిద్ధి చెందింది. ఈ విభాగం యొక్క దృష్టి ఉన్నత విద్యతో ప్రజల మానసిక ప్రశాంతత మరియు శారీరక దృఢత్వానికి గొప్ప సేవలను విస్తరించడం.

ఈ డిపార్ట్‌మెంట్ లక్షలాది మందికి ఆరోగ్యం కోసం శిక్షణ ఇచ్చింది మరియు వేలాది మంది నిపుణులకు శిక్షణ ఇచ్చింది

మరియు బోధకులు యోగాను అంతర్జాతీయ చిహ్నంగా మార్చారు. ఈ విభాగం ప్రవేశపెట్టింది

ఆరు నెలలు, ఒక సంవత్సరం పి.జి. డిప్లొమా, M.A-యోగ మరియు Ph.D. కార్యక్రమాలు. ఈ విభాగంలో ఇ-క్లాస్ రూమ్, 3 యోగా ప్రాక్టీస్ హాల్స్, మెడిటేషన్ హాల్, సెమినార్ హాల్, లైబ్రరీ మరియు క్రియా లేబొరేటరీలతో సహా 3 తరగతి గదులు ఉన్నాయి. ప్రస్తుత వైస్ ఛాన్సలర్‌గా ఉన్న కాలంలో ప్రొ.పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఈ విభాగం యోగా గ్రామంలో అనేక అంతర్జాతీయ మరియు జాతీయ సెమినార్లు / వర్క్‌షాప్‌లను నిర్వహించింది. తరువాత, భారతదేశం మరియు విదేశాలలో (శ్రీలంక) 10 యోగా అనుబంధ కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. IDY మరియు రథసప్తమి కార్యక్రమాలు మొదలైన వాటితో సహా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం కోసం ఈ విభాగానికి అనేక లక్షల రూపాయల గ్రాంట్లు అందాయి.

యోగాభ్యాసం ఉదయం 6:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6:30 గంటలకు ముగుస్తుంది. ప్రతి రోజు. ధ్యాన కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. యోగా గ్రామం క్రియాస్‌కు ప్రసిద్ధి చెందింది. 80 ఏళ్లలోపు వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. జిల్లా యోగా అసోసియేషన్‌తో కలిసి యోగా గ్రామంలో అన్ని వయసుల యోగా ప్రేమికుల 3 జిల్లాలకు ఉత్తరాంధ్ర యోగాసన పోటీలు నిర్వహిస్తున్నారు.

ఈ సంవత్సరం IDY థీమ్‌ను విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌తో కలిసి జరుపుకుంటారు. రియర్ అడ్మిరల్ R. విజయ్ శేఖర్ N.M., అడ్మిరల్ సూపరింటెంట్ నేవల్ డాక్‌యార్డ్ మరియు అతని బృందం 60 మంది ఉద్యోగులు మరియు సిబ్బంది మరియు యోగా మరియు కాన్షియస్‌నెస్ విభాగానికి చెందిన విద్యార్థులు 6.30 నుండి 10.00 A.M సమయంలో తగిన రీతిలో జరుపుకున్నారు. జూన్ 15, 2024న. రెండవది, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా 21 జూన్, 2024న ఆంధ్రా యూనివర్శిటీలోని యోగా విలేజ్‌లో IDYని జరుపుకుంది. ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా మరియు యోగా డిపార్ట్‌మెంట్ ఉద్యోగులందరూ ఈ గ్రాండ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ యోగా గ్రామంలో గౌరవ సంచాలకులు ప్రొ.ఓ.ఎస్.ఆర్.యు.భాను కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మా వైస్ ఛాన్సలర్‌గా, ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి యోగా అభ్యాసకుడు అతను పైన పేర్కొన్న అన్ని IDY ప్రోగ్రామ్‌లను ప్రోత్సహిస్తాడు.

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము

మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా



బృందావనార్చన సేవ

తేది : 21 - 06 - 2024 శుక్రవారం

మన మొగలిచెర్ల అవధూత శ్రీదత్తాత్రేయ స్వామి వారి అనంత తపఃశక్తి నిక్షిప్తమయున్న బృందావనాన్ని (సమాధి) మీ స్వహస్తాలతో అభిషేకించే అద్భుత అవకాశం ఇది !!

రండి ... పాల్గొనండి . . . తరించండి !!!

గమనిక : బృందావనార్చనసేవ

జూన్ 21 వతేది ఉదయం గం॥ 9.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది.

వివరములకు సంప్రదించవలసిన నెంబర్ 99 08 97 36 99

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.ravi kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.